# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 247 | పేజీలు 16 | వెల 4/- | మంగళవారం 26 ఆగష్టు 2025


మహిళల చైతన్యానికి నిలువెత్తు సాక్ష్యం..

# స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్



"స్త్రీ శక్తి పథకం.. పేరు లాగానే ఆంధ్రప్రదేశ్ మహిళల శక్తిని నడుపుతోంది. ఉచిత బస్సు ప్రయాణంతో చదువు, ఉద్యోగం, జీవిత ప్రయాణం. ఈ విజయంలో మహిళల చైతన్యం, పరిణితి ముఖ్య పాత్ర పోషించిందని గుర్తించిన సీఎం చంద్రబాబు. ఇప్పుడు మరింత ఆధునికీకరణతో, భద్రతతో, అందుబాటులో ఉండే సేవలవైపు అడుగులు వేస్తున్నారు.

- ❑ మహిళల మద్దతుతో మెరుగైన మౌలిక సదుపాయాలు!
- ❑ ఉచిత బస్సులకు మహిళల అద్భుత స్పందన!
- ❑ బస్సుల్లో భద్రత.. సౌలభ్యం.. స్వేచ్ఛ!
- ❑ స్త్రీ శక్తి పథకం... ప్రజల ఆదరణతో రవాణా విప్లవం!
- ❑ త్వరలో లైవ్ ట్రాకింగ్ ప్రారంభం..
- ❑ బస్సుల వేళలు ముందే తెలుసుకునే సౌలభ్యం
- ❑ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు ధన్యవాదాలు: సీఎం
- ❑ స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టండి
- ❑ ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు

## ప్రతిభకు పదిలం.. ప్రభుత్వ ప్రోత్సాహం!



- రాష్ట్రం గర్వించే గురుకుల విద్యార్థులు!
- పేదల విద్యార్థుల్లో ప్రపంచ స్థాయి ప్రతిభ!
- ఒక్కో విజేతకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహక చెక్కులు
- వచ్చే ఏడాది నాలుగు రెట్లు ఫలితాల లక్ష్యం: సీఎం
- ప్రతిభావంతుల విజయానికి గురుకుల శిక్షణే కారణం

## ఆరోగ్య ఆవిష్కరణలకు బ్రెయిన్ బాట

- స్టాన్‌ఫోర్డ్, రతన్ టాటా ఇన్నోవేషన్‌తో ఏపీకి గ్లోబల్ మద్దతు
- ఏఐ, మెడ్ టెక్‌లో అభివృద్ధికి ఇంటర్నేషనల్ బలకట్టింపు
- వైద్య పరిశోధన, శిక్షణ, స్టార్టప్స్‌కు కేంద్రబిందువుగా ఏపీ అభివృద్ధి
- ఆరోగ్య రంగంలో డిజిటల్ పరిష్కారాల కోసం గ్లోబల్ ఎం.ఓ.యూ.లు
- ప్రతి గ్రామానికి టెక్ ఆధారిత వైద్య సేవలు: సీఎం చంద్రబాబు
- కుప్పంలో డిజినెర్వ్ సెంటర్ నుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- బ్రెయిన్ ద్వారా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పుల ఆశయం
- అంతర్జాతీయ బయోడిజైన్ నిపుణులతో సీఎం చంద్రబాబు సమావేశం

## ఆరోగ్య ఆంధ్రకు నడక మొదలు!

### మండలానికో 'జనఔషధి' స్టోర్ : సీఎం

- ◆ బీసీ యువతకు ఉపాధి
- ◆ ఆరోగ్య రథం ప్రారంభం..
- ◆ ఉచిత వైద్య సేవలు ప్రతి పల్లెలో
- ◆ రూ.25 లక్షల వైద్య బీమా.. మరింత మందికి లబ్ధి
- ◆ అమరావతిలో నేచరోపతి యూనివర్శిటీ
- ◆ త్వరలో 'యోగా ప్రచార పరిషత్'
- ◆ ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి
- ◆ ఎన్టీఆర్ బేబీ కిట్స్.. అమలుకు రెడీ
- ◆ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి అభివృద్ధి
- ◆ వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



## నదుల పరవళ్ళే.. రైతుకి ఉజ్వల భవిష్యత్తు!



- ❑ ప్రవాహాలతో ప్రాజెక్టులు నిండాలి!
- ❑ వరద నీటిని ప్రాజెక్టుల్లోకి మళ్లించండి
- ❑ రాయలసీమలో చెరువులన్నీ జలాలతో కళకళలాడాలి
- ❑ పోలవరం పనులకు వేగం.. నిధులకు అడ్డుపాటు లేదు
- ❑ భూగర్భ జలాల రీఛార్జ్‌కు ప్రత్యేక దృష్టి
- ❑ తెలుగు గంగ.. కుందూ విస్తరణతో 35 టీఎంసీ నీరు
- ❑ చిత్తూరు వరకు నీటి ప్రయాణానికి బ్లూప్రింట్
- ❑ జలవనరుల శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



# ప్రతిభకు పదిలం.. ప్రభుత్వ ప్రోత్సాహం!







- రాష్ట్రం గర్వించే గురుకుల విద్యార్థులు!
- పేదల విద్యార్థుల్లో ప్రపంచ స్థాయి ప్రతిభ!
- ఒక్కో విజేతకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహక చెక్కులు
- వచ్చే ఏడాది నాలుగు రెట్లు ఫలితాల లక్ష్యం: సీఎం
- ప్రతిభావంతుల విజయానికి గురుకుల శిక్షణే కారణం

**అమరావతి, ఆగస్ట్ 25(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివి ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లో విజయం సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ముఖ్యమంత్రి... మరింతగా కష్టపడి ఉన్నత చదువుల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు... రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### ప్రోత్సహించండి... స్ఫూర్తినింపండి

'విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు రూపుదిద్దుకోవాలి. రాష్ట్రంలోని విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా ఉంది. ఇందుకు 55 మంది విద్యార్థులే నిదర్శనం. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాదికి నాలుగు రెట్లు పెరగాలి. ఇప్పుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు తాము చదువుకున్న పూర్వ విద్యాసంస్థకు వెళ్లి అక్కడ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి.' అని ముఖ్యమంత్రి విద్యార్థులతో అన్నారు.

### 356 మందికి శిక్షణ... 55 మంది ఎంపిక

కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ-నీట్ సెంటర్లలో వీరంతా కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారు. ఈ సెంటర్లలో జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్‌లో 176 మంది శిక్షణ పొందగా 129 మంది క్వాలిఫై అయ్యారు. నీట్‌కు 180 మంది కోచింగ్ తీసుకోగా 143 మంది క్వాలిఫై అయ్యారు. చివరగా ఐఐటీలో 12 మంది, నిట్‌లో 30 మంది, నీట్ ఎంబీబీఎస్‌లో 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థినులు ఉండటం విశేషం. వీరు కాకుండా బీడీఎస్‌లో మరో 14 మందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది. జీఎఫ్‌టీఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో 19 మందికి సీట్లు లభిస్తాయి.

### ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్లు

ఈ ఏడాది కొత్తగా మరో 7 ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశం చివరిలో ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు, ఒక్కో విద్యార్థికి రూ.లక్ష చొప్పున చెక్ స్వయంగా అందించి వారితో విడివిడిగా ఫోటోలు దిగారు. మొత్తం 55 మంది విద్యార్థులకు రూ.55 లక్షలు ఇచ్చారు. విద్యార్థులు అంతా పేదరికం నుంచి వచ్చి ఉత్తమ ప్రతిభ చూపడంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భుజం తట్టి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సమావేశం చివరిలో బోధనా సిబ్బంది, విద్యార్థులు ముఖ్యమంత్రితో గ్రూపు ఫోటో తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

# నదుల పరవళ్ళే.. రైతుకి ఉజ్వల భవిష్యత్తు!

- ప్రవాహాలతో ప్రాజెక్టులు నిండాలి!
- వరద నీటిని ప్రాజెక్టుల్లోకి మళ్లించండి
- రాయలసీమలో చెరువులన్నీ జలాలతో కళకళలాడాలి
- పోలవరం పనులకు వేగం.. నిధులకు అడ్డుపాటు లేదు
- భూగర్భ జలాల రీఛార్జ్‌కు ప్రత్యేక దృష్టి
- తెలుగు గంగ.. కుందూ విస్తరణతో 35 టీఎంసీ నీరు
- చిత్తూరు వరకు నీటి ప్రయాణానికి బ్లూప్రింట్
- జలవనరుల శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 25:** కృష్ణా, గోదావరి నదుల్లో ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికా రులను ఆదేశించారు. ప్రస్తుతం ఎగువ నుంచి కొనసాగుతున్న ప్రవాహాలతో ప్రాజెక్టులన్నీ పూర్తిగా నింపాలని సూచించా రు. రాష్ట్రంలోని చెరువులన్నీ నిండేందుకు తగిన ప్రణాళికలు చేయాలని అన్నారు. ప్రత్యేకించి రాయలసీమలోని చెరువుల్ని తక్షణం నింపేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని కాలువల ద్వారా మళ్లించి చెరువుల్లోకి పంపాలని సూచించారు. ప్రధాన కాలువల నుంచి ఫీడర్ కెనాల్స్‌కు ఉన్న అడ్డంకులను సరిచేసి నీటిని సరఫరా చేయాలని సీఎం స్పష్టం చేశారు. అడ్డంకులు తొలగించి నీరిస్తేనే ప్రజలకు, రైతులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లినట్టే.. మిగతా ప్రాంతాలకూ నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. సముద్రంలోకి వృథాగా ప్రవాహాలు వెళ్తుంటే బాధ కలుగుతోందని సీఎం అన్నారు. వరద నీటిని సద్వినియోగం చేసుకుంటేనే రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. రాయలసీమలోని చెరువులు నింపేందుకు ఎంత నీరు అవసరం, ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయన్న అంశాలను గుర్తించి వాటిని సరి చేయాల్సిందిగా సీఎం సూచించారు. తెలుగు గంగ, కుందూ నదుల విస్తరణ జరిగితేనే నీటిని దిగువన రిజర్వాయర్లకు తరలించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి రాయలసీమలోని జిల్లాలకు నీరు అందుతోందని.. సోమశిల, కండలేరు రిజర్వాయర్లను త్వరగా నింపాలన్నారు. కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లిలో ఉన్న చెరువులను ఈ నీటి ద్వారా నింపాలన్నారు. నిప్పుల వాగు, కుందూ విస్తరణ ద్వారా 35 టీఎంసీల నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని అధికారులు వివరించారు. మరో మూడు రోజుల్లో సోమశిల రిజర్వాయర్ నిండుతుందని, కండలేరు రిజర్వాయర్ నింపేందుకు మరికొంత సమయం పట్టే అవకాశముందని తెలిపారు. జీడిపల్లి నుంచి పీఏబీఆర్ కు అక్కడి నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లను నింపాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలో భూగర్భ జలాలు రీఛార్జి చేసే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూగర్భ జలాల సగటు నీటి మట్టం 9.92 మీటర్ల లోతున ఉన్నట్టు అధికారులు వెల్లడించారు.

### పోలవరం ఎడమ కాలువ పనుల్లో వేగం పెంచండి

పోలవరం ఎడమకాలువ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిధులకు ఇబ్బంది లేదని పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. వంశధార- నాగావళి, చంపావతి నదులను అనుసంధానించేందుకు ఏం పనులు చేపట్టాలన్న అంశాన్ని గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రూల్స్ కోసం కాదు రిజల్ట్స్ కోసం పనిచేయాలని సీఎం అధికారులకు సూచించారు. గాలేరు నగరి ద్వారా కడపకు, పేరూరు- బీటీపీ ద్వారా హిందూపూర్ కు, మదనపల్లె, తంబళ్లపల్లిలకు అడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు వరకూ నీళ్లు తీసుకెళ్లేందుకు ఏం చేయాలన్న దానిపై బ్లూప్లింట్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఆ శాఖ సలహాదారు వేంకటేశ్వరరావు, ఈఎన్సీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మహిళల చైతన్యానికి నిలువెత్తు సాక్ష్యం..

# స్త్రీ శక్తి విజయం

- మహిళల మద్దతుతో మెరుగైన మౌలిక సదుపాయాలు!
- ఉచిత బస్సులకు మహిళల అద్భుత స్పందన!
- బస్సుల్లో భద్రత.. సౌలభ్యం.. స్వేచ్ఛ!
- స్త్రీ శక్తి పథకం... ప్రజల ఆదరణతో రవాణా విప్లవం!
- త్వరలో లైవ్ ట్రాకింగ్ ప్రారంభం..
- బస్సుల వేళలు ముందే తెలుసుకునే సౌలభ్యం
- పథకాలను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు ధన్యవాదాలు: సీఎం
- స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టండి
- ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 25(ఎల్లో సింగం):**
మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైన మేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తా.
డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పిస్తే.. ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రొత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుంది." అని సీఎం చెప్పారు.

**సహకరిస్తోన్న మహిళలకు ధన్యవాదాలు**

"స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అవసరం ఉంటేనే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా సరే.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి... వారికి చేయూత అందివ్వడానికే స్త్రీ శక్తి పథకం ప్రారంభిస్తున్నామని మహిళలకు చెప్పాను. ఆ మేరకు మహిళలు కూడా సహకరిస్తున్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని... దానికి అనుగుణంగా వ్యవహరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు సహకరించిన విధంగానే మహిళలు భవిష్యత్తులోనూ సహకరించాలని కోరుతున్నాను. ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులు సహకరించాలి. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే.. మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మరింత మేలు ప్రజలకు, మహిళలకు చేకూర్చగలం." అని చంద్రబాబు వివరించారు.

**బోర్డులు పెట్టండి... లైవ్ ట్రాకింగ్ అమల్లోకి తీసుకురండి...**

"స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య ఎంత మేరకు పెరిగిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు ప్రయాణిస్తే.. 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారని.. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు వివరించారు. అలాగే స్త్రీ బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. లైవ్ ట్రాకింగ్ విధానం అమల్లోకి వస్తే.. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్ష సందర్భంగా ఆర్టిక్యులేటెడ్ ఈ – బస్సులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ తరహా బస్సులు ప్రస్తుతమున్న సాధారణ బస్సులకు... మెట్రో రైలుకు మధ్య మిడిల్ లెవెల్ ట్రాన్స్ పోర్టు వ్యవస్థగా ఉంటాయని అధికారులు వివరించారు.

## అనంతబాబు డ్రైవర్ హత్యకేసులో ముందుకు సాగని దర్యాప్తు

**కాకినాడ, ఆగస్ట్ 25(ఎల్లో సింగం):**
వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ హత్యకేసులో తదుపరి విచారణకు కోర్టు ఆదేశాలిచ్చినా దర్యాప్తు ముందుకు సాగటంలేదు. వైసీపీ హయాంలో సంచలనం సృష్టించిన దళిత డ్రైవర్ డోర్ డెలివరీ కేసులో అప్పటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో పోలీసులు విచారణ సక్రమంగా చేపట్టక పోవడం ప్రస్తుత పునర్విచారణకు ఇబ్బందిగా మారింది. కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా హత్య చేసి.. ఆ మృతదేహాన్ని అతడి ఇంటికి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తదుపరి విచారణకు కోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది.
దీంతో ఈ కేసు విచారణను పోలీసులు పున: ప్రారంభించారు. అయితే ఈ కేసు పోలీసులకు తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసుల ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదాల వల్ల ఈ చిక్కులు ఏర్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్ట్ సమయంలో అతడి ఐ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కానీ ఆ ఫోన్ పాస్‌వర్డ్‌ను మాత్రం పోలీసులు తీసుకోక పోవడంతో.. కొత్త చిక్కులు వచ్చాయని పోలీసులు చెబుతున్నారు.
డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకు ముందు ఎమ్మెల్సీ అనంతబాబు.. ఫోన్‌లోని వాట్సాప్ కాల్ ద్వారా ఎవరెవరితో మాట్లాడారో తెలుసుకునేందుకు, అలాగే ఫోన్‌లోని వీడియోలను సేకరించేందుకు గతంలో ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఏ మాత్రం ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. సాధారణంగా ఓ నేరం జరిగితే జరిగితే పోలీసులు ముందుగా అతను ఎవరికి కాల్ చేశాడు.. ఆ తర్వాత ఎవరికి ఫోన్ చేశాడు అన్నది ఆరా తీస్తారు. అప్పుడు ఆ నేరంలో భాగస్వామ్యం అయిన వారు.. అలాగే.. హత్యకు కారణాలు వెల్లడి అవుతాయి. కానీ అనంతబాబు వ్యవహారంలో పోలీసులు అసలు దర్యాప్తే చేయలేదు. ఆయన చెప్పింది రాసుకుని అదే విచారణ అన్నట్లుగా వ్యవహరించారు. తాజాగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఈ అంశాలను పరిశీలించి నివ్వెరపోతున్నారు. ఈ కేసును గతంలో దర్యాప్తు చేసిన పోలీసుల నిర్లక్ష్యానికి ఇది నిలువెత్తు సాక్ష్యమని వారు పేర్కొంటున్నారు. దీంతో కోర్టు నుంచి పాస్ వర్డ్ అనుమతి పొందడం ద్వారా అనంతబాబు ఫోన్ తెరిచేందుకు పోలీసులు తమ వంతు ప్రయత్నాలను ప్రారంభించారు. ఇక ఈ హత్య కేసు విచారణలో భాగంగా తాజాగా అనంతబాబు భార్యకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వైసీపీ నేత, ఎమ్మెల్సీ అనంత బాబు.. తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా హత్య చేయడంతోపాటు.. ఆ మృతదేహాన్ని అతడి ఇంటికి తీసుకు వెళ్లి డోర్ డెలివరీ చేశారు.
ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ వ్యహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినా.. వైసీపీ అధికారంలో ఉండడంతో.. ఈ కేసు దర్యాప్తు ముందుకు సాగలేదు. అయితే ఈ కేసును తిరిగి సమగ్రంగా విచారించేందుకు ఇటీవల కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే.

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

*- లోకేష్ చొరవకు సీఎం గ్రీన్‌సిగ్నల్*

**అమరావతి, ఆగస్ట్ 25(ఎల్లో సింగం):**



రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టే మండపాలకు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా విద్యుత్ సౌకర్యం అందించనున్నారు.
ఈ నిర్ణయానికి మూలకారకుడిగా మంత్రి నారా లోకేష్ నిలిచారు. పండుగల సందర్భంగా విద్యుత్ ఖర్చుతో ఇబ్బంది పడుతున్న గణేష్ ఉత్సవ కమిటీల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై స్పందించిన ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో చర్చించారు. ప్రభుత్వ అంచనా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 15,000కు పైగా గణేష్ మండపాలు ఏర్పడే అవకాశముంది. వీటికి ఉచిత విద్యుత్ అందించేందుకు సుమారు రూ.25 కోట్లు ఖర్చవుతుంది. అయినప్పటికీ కోట్లాది భక్తుల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని ఉచిత విద్యుత్ కల్పించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రత్యేక జీఓ విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇక విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఇదే విధంగా ఉచిత విద్యుత్ అందించనున్నారు.
ఈ నిర్ణయం ప్రజలు సాంస్కృతికంగా, భక్తిశ్రద్ధగా జరుపుకునే పండుగలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎలా ఉంటుందో చూపుతోంది. పండుగ సమయాల్లో సామూహిక వేడుకలకు తోడుగా భక్తులపై ఆర్థిక భారం పడకుండా చూడడం ముఖ్య ఉద్దేశమని మంత్రి లోకేష్ తెలిపారు.

# ఆరోగ్య ఆంధ్రకు నడక మొదలు!

## మండలానికో 'జనఔషధి' స్టోర్

- బీసీ యువతకు ఉపాధి
- ఆరోగ్య రథం ప్రారంభం..
- ఉచిత వైద్య సేవలు ప్రతి పల్లెలో
- రూ.25 లక్షల వైద్య బీమా.. మరింత మందికి లబ్ధి
- అమరావతిలో నేచరోపతి యూనివర్శిటీ
- త్వరలో 'యోగా ప్రచార పరిషత్'
- ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి
- ఎన్టీఆర్ బేబీ కిట్స్.. అమలుకు రెడీ
- ఇంక్లూజివ్ సిటీగా అమరావతి అభివృద్ధి
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగస్ట్ 27 :**
రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచరోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగమం అయ్యింది.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు :**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ది కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

**ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి :**

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన :**

వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆస్పత్రులకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచరోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు :**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

**ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం' :**


'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి :**

పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# స్త్రీ శక్తి విజయోత్సవ సభ @ కోవూరు

- కోవూరులో వేడుకగా స్త్రీ శక్తి విజయోత్సవ సభ
- మహిళల నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం
- సూపర్ సిక్స్.. మహిళల జీవన మార్గాన్ని మార్చిన పథకాలు
- ఉచిత బస్సులు, వడ్డీలేని రుణాలు.. ప్రతి మహిళకు భరోసా
- తల్లికి వందనం, తక్కువ వ్యయంతో గృహాలు
- మహిళా పారిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈతో చేయూత: ఎంపీ
- కోవూరు అభివృద్ధికి అంకితభావం: ఎమ్మెల్యే
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ నినాదాలు
- ఆస్తిలో సమాన హక్కు కల్పించిన చరిత్ర మనది
- తాత ఎన్టీఆర్ భావజాలాలను ముందుకు తీసుకెళ్తున్నారు లోకేష్ - ఎమ్మెల్యే ప్రశాంతమ్మ




**కోవూరు, ఆగష్టు 25(ఎల్లో సింగం):**
సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అన్న నినాదాలు హోరెత్తాయి. తరలివచ్చిన మహిళాగణంతో కోవూరు వీధులు కిక్కిరిశాయి. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై ఆనందహేళి వెల్లివిరిసింది. కోవూరులోని తాసిల్దారు కార్యాలయ ఆవరణలో దాదాపు 5వేల మంది మహిళామణుల సమక్షంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఆద్యంతం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు హాజరుకాగా మహిళలు వారికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు పాలనలో జరిగిన లబ్ధిని వివరిస్తూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పలువురు మహిళలతో ముచ్చటించి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు మహిళా సాధికారత ఎలక్షంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పారు. మహిళా శక్తికి నిదర్శనమే ప్రశాంతిరెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడమని ఉద్ఘాటించారు. చంద్రబాబు అవకాశం ఇవ్వడం వల్లే ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యేగా తాను ఎంపీగా ఇక్కడ ఉన్నామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నిత్యం కోవూరు ప్రజల అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మహిళలకు సంబంధించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 10 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని, దీని ద్వారా రూ. 3.7 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తున్నారని, మహిళల రక్షణ కోసం శక్తి యాప్‌ను కూడా తీసుకువచ్చారన్నారు. డ్వాక్రా మహిళలకు(self help groups) వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కార్యక్రమం కింద అకౌంట్లో 15000 జమ చేశారని, ప్రతి నెల ఒకటవ తేదీన ఇంటింటికి పెన్షన్ అందజేస్తూ ఆదుకుంటున్నారన్నారు.

**ఎం ఎస్ ఎం ఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తా**

జిల్లాలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ఎంపీగా తనవంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా మహిళలు మంచి ఆలోచనలతో ముందుకు వస్తే ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా తగిన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మహిళలు ముందుకు రావాలని, అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. మహిళా సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పాలన నుంచి నేటి వరకు మహిళాభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నారన్నారు. యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి రూపొందించిన సంక్షేమ కార్యక్రమమే స్త్రీ శక్తి పథకమన్నారు. ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం అని ఎలా గుర్తుంటుందో అదే రోజు రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన స్త్రీ శక్తి పథకం కూడా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కానుకగా ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగాలు, చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలతో పాటు చదువుకునే విద్యార్థినులకు స్త్రీ శక్తి పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

చంద్రబాబు నేతృత్వంలో ఉన్నది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని చాటి చెప్పేలా అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ లోని 90 శాతం పథకాలు అమలు చేశారన్నారు. వచ్చే మార్చినాటికి సొంత ఇళ్ళు లేని కుటుంబాలకు 10 లక్షల ఇళ్లు నిర్మించి అక్క చెల్లమ్మలకు కానుకగా ఇచ్చే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టినట్టు ఆమె వెల్లడించారు. బాలికలను ఉన్నత చదువులు చదివించాలనుకునే పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో తల్లికి వందనం దోహదపడుతుందన్నారు. దీపం- 2 పథకం ద్వారా ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందచేస్తూ లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా చేయూతనిస్తున్నారన్నారు. ఇంటికి పెద్ద కొడుకులా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుని మనసారా ఆశీర్వదించి తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఆమె మహిళలను కోరారు.

**పలువురికి ఘన సత్కారం..**

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఘనంగా సత్కరించారు. టీడీపీ నాయకురాలు, మాజీ ఎంపీపీ యాకసిరి వెంకటరమణమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు బండి విజయలక్ష్మి, సంఘ సేవకురాలు కె.సుభద్రమ్మ, సంఘమిత్ర పొదుపు సంఘ అధ్యక్షురాలు సిహెచ్ రమ్య, DSCలో 4 జాబ్స్ సాధించిన దాసరి ద్వివర్ణ లక్ష్మి, ఆశా వర్కర్ దార్ల కామేశ్వరమ్మ సన్మానం అందుకున్నారు.

# ఆరోగ్య ఆవిష్కరణలకు బ్రెయిన్ బాట



- **స్టాన్‌ఫోర్డ్, రతన్ టాటా ఇన్నోవేషన్‌తో ఏపీకి గ్లోబల్ మద్దతు**
- **ఏఐ, మెడ్ టెక్‌లో అభివృద్ధికి ఇంటర్నేషనల్ బలకట్టింపు**
- **వైద్య పరిశోధన, శిక్షణ, స్టార్టప్స్‌కు కేంద్రబిందువుగా ఏపీ అభివృద్ధి**
- **ఆరోగ్య రంగంలో డిజిటల్ పరిష్కారాల కోసం గ్లోబల్ ఎం.ఓ.యూ.లు**
- **ప్రతి గ్రామానికి టెక్ ఆధారిత వైద్య సేవలు: సీఎం చంద్రబాబు**
- **కుప్పంలో డిజినెర్వ్ సెంటర్ నుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ**
- **బ్రెయిన్ ద్వారా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పుల ఆశయం**
- **అంతర్జాతీయ బయోడిజైన్ నిపుణులతో సీఎం చంద్రబాబు సమావేశం**

**అమరావతి, ఆగస్టు 25(ఎల్లో సింగం):**
వైద్యారోగ్య రంగంలో వినూత్న ఆవిష్కరణల కోసం భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ (BRAIN) కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో అంతర్భాగంగా ఈ రీసెర్చి ఇన్నోవేషన్ కార్యకలాపాలు ఉంటాయని ఆయన అన్నారు. ఏఐ, మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్, అమెరికాలోని ప్రతిష్టాత్మక స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సంయుక్త భాగస్వామ్యంలో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆరోగ్య రంగంలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా భారత్ బయో డిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో, నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా పని చేయనుంది. అంతర్జాతీయ, స్థానిక నైపుణ్యాలను సమన్వయం చేయటం ద్వారా ప్రజారోగ్య రంగంలో బ్రెయిన్ కార్యక్రమం గణనీయమైన మార్పులను తీసుకువచ్చే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్ కు చెందిన వేర్వేరు దేశాల వైద్య నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. ఈ ప్రాజెక్టు ద్వారా మెడికల్ టెక్నాలజీ రంగంలో కొత్త స్టార్టప్ లతో పాటు పరిశోధనలు, నిపుణులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తద్వారా ఏపీ నాలెడ్జి ఎకానమీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

### మెడ్ టెక్ ఆవిష్కరణలు- పరిశోధనలు

ఆస్ట్రేలియా, అమెరికా, ఇజ్రాయెల్, జపాన్, సింగపూర్, తైవాన్, ఐర్లాండ్ తదితర దేశాలకు చెందిన వైద్య నిపుణులు ఆయా దేశాల్లో బయోడిజైన్ కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏఐ,మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ కలపాల, స్టాన్‌ఫర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ ప్రొఫెసర్ అనురాగ్ మైరల్, ఆసియా పసిఫిక్ బయోడిజైన్ సహాధ్యక్షుడు డాక్టర్ యోనా వైస్‌బచ్, బయోడిజైన్ ఆస్ట్రేలియా ఛైర్ ప్రొఫెసర్ కెవిన్ ఫ్లెగర్, టోక్యో బయోడిజైన్ ప్రతినిధి యూరియోన్ కొబయాషి, తైవాన్ బయోడిజైన్ నుంచి జేమ్స్ చియెన్-హియా ట్సెంగ్, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ మార్క్ చాంగ్, మిరాయ్ మెడికల్ సహ వ్యవస్థాపకుడు కొలిన్ ఫోర్డే తదితరులు ముఖ్యమంత్రికి తమ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను వివరరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ను వైద్యారోగ్య రంగంలో ఆవిష్కరణలకు, మెడ్‌టెక్ పరిశోధనలకు కేంద్రంగా అభివృద్ధి చేయాలనే రోడ్‌మ్యాప్ పై ముఖ్యమంత్రి చర్చించారు. వైద్యారోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, సాంకేతిక బదిలీ స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర రంగాల్లో సహకారం అందించే అంశంపై గ్లోబల్ నిపుణులు - ఏపీ ప్రభుత్వం మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రత్యేకించి యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ఎయిమ్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందంతో భారత్ బయోడిజైన్ - బయోడిజైన్ ఆస్ట్రేలియాలు ఉమ్మడిగా పనిచేయనున్నాయి. వైద్యారోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, విద్యార్థులకు ప్రత్యేక కోర్సులను నిర్వహించేలా ఈ ఒప్పందం సహకరించనుంది.

### భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ హెల్త్ టెక్నాలజీ, డిజిల్ హెల్త్ ఇన్నోవేషన్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమం ప్రధానంగా పనిచేయనుంది. ముందస్తు విశ్లేషణల ద్వారా వ్యాధుల సంక్రమణను నియంత్రించటం, ముందస్తుగా ఆరోగ్య భద్రతా కార్యక్రమాలు, తక్కువ వ్యయంతో ఆరోగ్య సేవల్ని ప్రజలకు అందించే అంశాలపై దృష్టి సారించనుంది. ఆదే సమయంలో అంతర్జాతీయ బయో డిజైన్ ఎకోసిస్టంలను -భారత్‌లో ఉన్న భాగస్వాములను అనుసంధానించటంపైనా ఈ ఒప్పందం సహకరించనుంది. ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న ఉత్తమ విధానాల్ని ఏపీలో అమలు చేయటం, బయోడిజైన్ లో శిక్షణ, పరిశోధనా రంగాల్లో అంతర్జాతీయ సహకారం, ప్రజారోగ్య రంగంలో ఆవిష్కరణల్ని, స్టార్టప్ లను ప్రోత్సహించటం లాంటి అంశాలపై దృష్టి పెట్టనుంది. దీంతో పాటు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కూడా అందించేలా సమావేశంలో చర్చించారు. వీటితో పాటు ఆర్టిఫిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆరోగ్య సేవలు అందించే అంశంతో పాటు చౌకగా మెడ్ టెక్ పరికరాలు, వైద్యారోగ్య రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపైనా దృష్టి పెట్టనున్నారు.

### ప్రజారోగ్యంలో డిజినెర్వ్ సెంటర్

ప్రజారోగ్యంలో ఇప్పటికే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య సేవలు అందించేలా కార్యక్రమాన్ని చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. చిత్తూరు జిల్లా కుప్పంలో టాటా- గేట్స్ ఫౌండేషన్‌లతో కలిసి డిజినెర్వ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఏరియా ఆస్పత్రిని అనుసంధానించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా డిజినెర్వ్ సెంటర్ సేవలు విస్తరిస్తామని తెలిపారు. ఆధునిక వైద్య సేవలతో పాటు భారతీయ సంప్రదాయ వైద్య విధానాలైన యోగా, నేచురోపతిని కూడా ప్రజారోగ్యం కోసం అనుసంధానిస్తున్నామని తెలిపారు. విశాఖలోని ఏపీ మెడ్ టెక్ జోన్ కూడా ఆధునిక వైద్య పరికరాల తయారీలో కీలకంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుత ఒప్పందంతో వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలు సాధ్యం అవుతాయని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, వైద్యారోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ తదితరులు హాజరయ్యారు.

### ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# విజయం కోసం మత్తుకు వీడ్కోలు!

### - మత్తు పదార్థాలపై విద్యార్థులకు 'ప్రజానాడి' అవగాహన



**మంగళగిరి, ఆగష్టు 25(ఎల్లో సింగం):**
యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై కొప్పురావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదకాకానిలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు. అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది.

"ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లో సింగం ఎఫెక్ట్..

# ఎక్కడ డాక్టర్? ఎక్కడ న్యాయం?


- మేకిలేని ఆసుపత్రిలో అధికారుల పరుగులు!
- ఎల్లో సింగం గర్జనకు అధికారుల స్పందన
- ఐటిడిఏ ఆదేశాలతో విచారణ ప్రారంభం
- రెండు ఏళ్లుగా దుమ్మా.. జీతాలు మాత్రం పూర్తి
- ఫిర్యాదుతో అధికార యంత్రాంగం రైతుల చేరువలో
- నామమాత్రపు వైద్యం.. పశువులకు ప్రాణహాని
- విచారణకు పశు సహాయ సంచాలకుల పర్యటన
- పత్రిక శబ్దానికి అధికార స్పందన

దేవీపట్నం ఆగస్టు 25( ఎల్లో సింగం ప్రతినిధి):
ఇందుకూరుపేట పశు వైద్యశాలకు వైద్యాధికారి గత రెండు సంవత్సరములుగా విధులకు హాజరు కాకుండా ఉద్యోగ విధులను బాధ్యతారహితంగా చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసి సక్రమంగా జీతం తీసుకుంటూ విధులకు దుమ్మా కొడుతుండడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇందుకూరు ఇందుకూరుపేట దేవీపట్నం మండల పరిసర ప్రాంతంలో గల పశువులు వ్యాధిని బారిన పడి సరైన చికిత్స అందక చనిపోవుతున్నాయి. కనీసం చికిత్స గాని ఇన్సూరెన్స్ లు గాని చేయించడం లేదు. ఈ ఆసుపత్రిలో కిందిస్థాయి సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్లు సచివాల సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు కానీ వైద్యాధికారి గత రెండు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు కానీ పశువుల రైతులకు కానీ అధికారులకు కానీ ఇతను ఎవరో తెలియడం లేదని అసలు డాక్టర్ అనే వారు ఉన్నారా లేరా అని ప్రశ్నించడం జరిగినది పశువుల వైద్యశాలకు వస్తే కేవలం కిందిస్థాయి సిబ్బంది మాత్రమే ఉంటూ నామమాత్రపు వైద్యం చేయడం వల్ల కొన్ని పశువులు చనిపోతున్నాయి దీనికి సంబంధించి వార్తా కథనం ప్రచురించడం జరిగినది ఈ సంఘటనపై ఈనెల 21వ తేదీన ప్రాజెక్ట్ అధికారి వారికి ఐటిడిఏ కార్యాలయంలో ఇందుకూరు గ్రామ కాపురస్తులు పాడి రైతు ఒమ్మి అప్పలరాజు,పారా లీగల్ వాలంటీర్,ఆదివాసి మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు కొంతమంది రైతులు కలిసి కంప్లైంట్ చేయడం జరిగినది ప్రాజెక్ట్ అధికారి వారు విచారణకు ఆదేశించడం జరిగినది దీనికి స్పందించిన అధికార యంత్రాంగం అయినటువంటి పశు సహాయ సంచాలకులు కె.బాబురావు పడాల విచారణకు ఇందుకూరుపేట పశువైద్యశాలకు మంగళవారం ఉదయం రావడం జరుగుతున్నది అని యలగాడ నాగేశ్వరరావు తెలిపారు.


ఇందుకూరుగ్రామంలో, మూగజీవి (గేదె)పై విషసర్పం దాడి
అందుబాటులో లేని పశువుల డాక్టర్

దేవీపట్నం ఆగస్టు 16 (ఎల్లో సింగం ప్రతినిధి)
మండలంలోని, ఇందుకురికి గ్రామంలో ఉమ్మి అప్పలరాజు అనే రైతుకి సంబంధించిన గేదెను ఉదయం తెలియని విష సర్పం ముట్టుకోవడం జరిగింది, అది గమనించిన రైతు కొంతమంది గ్రామస్తుల సహాయంతో, సంబంధిత ఎంపీడీవో ఫోన్ లోని సంప్రదించగా, వారు కూడా ఇందుకూరుపేట సంబంధించిన పశువుల హాస్పిటల్ సిబ్బంది, ఆ అమాకీ కోసం ప్రయత్నించగా ఎటువంటి ఫలితం లేకపోయింది. అలాగే రైతు అప్పలరాజు, వారి కుమారుడి సహాయంతో, ఇందుకురిపేట పశువుల హాస్పిటల్ వద్దకు తమ గేదెను అది కష్టం మీద తీసుకు వెళ్ళగా, పశువుల హాస్పిటల్ నందు ఎవరు సిబ్బంది లేకపోగా, చూసిచూసి తమ గేదె కు ఏ ప్రాణాపాయం జరుగుతుందనేని, కంగారుతో మరలా వెంటనే ఇంటి వద్దకు తీసుకువచ్చారు, కానీ అప్పటికే గేద, స్పృహ లేకుండా పడిపోయింది. ప్రస్తుతం మూగ జీవి ప్రాణాపాయ స్థితిలో ఉంది సరైన సమయంలో మూగజీవికి వైద్యం అంది ఉంటే తమ గేది మాకు దక్కేదనేని, రైతు ఆవేదన చెందుతున్నాడు, సుమారు 40000, 50వేల రూపాయలు విలువగల తమ గేదెను చూస్తూ చూస్తూ చంపుకున్నానని, కన్నీరు మున్నీరవుతున్నారు,అలాగే గ్రామస్తులు,యలగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చాలాకాలంగా ఇందుకూరుపేట పశువుల హాస్పిటల్ నందు, ఎటువంటి డాక్టర్స్ గాని హెల్పర్స్ గాని హాస్పిటల్లో అందుబాటులో ఉండటం లేదనేని, గతంలో కూడా అధికారులకు, అలాగే సర్వసభ్య సమావేశాలలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనేని, అయినా ఇప్పటి కూడా పశువుల హాస్పిటల్ లో సిబ్బంది కరువు అవడంతో, మూగజీవాలను కాపాడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇందుకూరుపేట పశువుల హాస్పిటల్ నందు డాక్టర్స్ హెల్పర్స్, ప్రస్తుత సీజన్లో పశువులకు అనేకమైనటువంటి వ్యాధులు సంక్రమించే సమయం కనుక హాస్పిటల్ నందు సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరుతున్నారు, అప్పలరాజు అనే రైతు గేదెను, ప్రాణాలతో రక్షించుకోవాలని, దుర్గాప్రసాద్, సీంబోతుల వీర వెంకట సత్యనారాయణ, కోనా నాగు, ఊట్ల చెంచా రెడ్డి తదితరులు గ్రామస్తులు సహాయంగా ఉన్నారు.మరియు అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని ఆ రైతుకి తగిన న్యాయం చేయాలని పత్రిక ముఖంగా కోరుతూ ఉన్నారు.

*ఆగస్టు 17న ఎల్లో సింగం ప్రచురించబడిన కథనం*


ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
పశు సంవర్ధక శాఖ

నుండి:
డా|| కె. బాబు రావు పడాల,
సహాయ సంచాలకులు,
ప్రాంతీయ పశు వైద్యశాల,
రంపచోడవరం,
అల్లూరి సీతారామ రాజు జిల్ల

వారికి,
బమ్మి అప్పల రాజు,
వై. నాగేశ్వర రావు,
ఇందుకూరు గ్రామము,
దేవీపట్నం మండలము
అల్లూరి సీతారామ రాజు జిల్ల

**లెటర్ నెం. 34/2025 తేది: 25-08-2025**

విషయం: ఇందుకూరుపేట పశు వైద్యాధికారి - 2 సంవత్సరాలుగా అందుబాటులో ఉండటం లేదు - ఇందుకూరు గ్రామస్తులు బమ్మి అప్పల రాజు, వై. నాగేశ్వర రావు, పి. లక్ష్మణ రావు, కె. సాయిరాం ప్రాజెక్ట్ అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, రంపచోడవరం వారికి ఫిర్యాదు ఇచ్చియున్నారు - విచారణకు హాజరు నిమిత్తము.
సూచిక: 1. ప్రాజెక్ట్ అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, రంపచోడవరం వారి యొక్క ఆజ్ఞ.
2. సూచి. నెం. 446/బి/2025 తేది: 23-08-2025 ఉపసంచాలకులు, రంపచోడవరం.

-oOo-

పైన తెలుపబడిన సూచికలను పురస్కరించుకొని ఇందుమూలముగా తెలియ చేయునది ఏమనగా, పశు వైద్యాధికారి, ఇందుకూరుపేట వారి పై తేది:23-08-2025 న ప్రాజెక్ట్ అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, రంపచోడవరం వారికి గత 2 సంవత్సరాలుగా విధులకు హాజరు కాలేదని ఫిర్యాదు చేసియున్నారు. ఈ యొక్క అభియోగం పై విచారణ జరుపుటకు తేది: 26-08-2025 ఉదయం 10:00 గం || లకు పశు వైద్యశాల, ఇందుకూరుపేట నందు విచారణ జరుపబడును.

కావున మీకు ఉన్న సమాచారం బట్టి తేది: 26-08-2025 ఉదయం 10:00 గం || లకు పశు వైద్యశాల, ఇందుకూరుపేట నందు హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఇట్లు
తమ విధేయులు
సహాయ సంచాలకులు,
ప్రాంతీయ పశు వైద్యశాల,
రంపచోడవరం,

ఇందు నకలు
1. ఉప సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, రంపచోడవరం వారికి తగు సమాచారం కొరకు సమర్పించడమైనది.
2. బమ్మి అప్పల రాజు, ఇందుకూరు గ్రామం, దేవీపట్నంల మండలం వారికి విచారణకు హాజరగు నిమిత్తము.
3. వై. నాగేశ్వర రావు, ఇందుకూరు గ్రామం, దేవీపట్నంల మండలం వారికి విచారణకు హాజరగు నిమిత్తము

## ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వండి

### పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



- టిడిఆర్ బాండ్లు అర్హులైన వారికి ఇస్తున్నాం.
- గ్రామాలనుంచి వచ్చే ఆదాయం గ్రామాభివృద్ధికే ఖర్చు చేయాలి.
- శెట్టిపల్లి భూముల సమస్య త్వరలో పరిష్కారం...
- ఆదాయం పెంపుదలకు కొత్త లే అవుట్స్ ఏర్పాటు..

తిరుపతి, ఆగస్టు 25(ఎల్లో సింగం) :
ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం ఉదయం తుడా కార్యాలయంలో నగరపాలక సంస్థ ,తుడా అధికారులతో అభివృద్ధి పనులు, ప్రజలకు కల్పించాల్సిన వసతులపై మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. తుడా టవర్స్ , ఫ్లాట్స్ , దుకాణాల పై వచ్చే ఆదాయ, వ్యయాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, వి.సి., జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ లో పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కార్మికులకు కల్పించాల్సిన వసతులపై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. టౌన్ షిప్ లను అభివృద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. తుడా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే నివేదికలను ఇవ్వకుండా వాస్తవాలను వివరించి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నెల్లూరు తరహాలో తిరుపతిలో కూడా రోడ్ల శుభ్రతకు స్వీపింగ్ మిషన్లను వినియోగించాలని అన్నారు.
ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణా రెడ్డి, శ్యాంసుందర్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ రూ.9,000 చేయాలి

### కేంద్రానికి పెన్షనర్ల గట్టినినాదం

- విజయవాడలో భారీగా ధర్నాకు ఎగబడ్డ రిటైర్డ్ ఉద్యోగులు
- పీఫ్ నిధుల్లో 10 లక్షల కోట్లు ఉన్నా... పెన్షనర్లకు న్యాయం లేదు
- సుప్రీం తీర్పును విస్మరించి కేంద్రం దామాషా విధానానికి పాల్పడుతోంది
- పెన్షన్ అమెండ్ యాక్ట్ రద్దు చేయాలంటూ మోదీకి వినతిపత్రాలు
- సీఎం చంద్రబాబుకు వినతి పంపిన రాష్ట్ర పెన్షనర్లు



విజయవాడ, ఆగస్టు 25(ఎల్లో సింగం):
ఆల్ ఇండియా కో–ఆర్డినేషన్ కమిటీ, ఏపి ఆర్ పి ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటల నుండి జరిగిన ధర్నా కార్యక్రమంలో పెద్దఎత్తున వివిధ రంగాలకు చెందిన పెన్షనర్లు పాల్గొన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చి, నిరసన తెలియచేశారు. ధర్నాని ఉద్దేశించి రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ అజయకుమార్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా పెన్షనర్లు తమ డిమాండ్ల సాధన కోసం అనేక విధాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మికులకు, పెన్షనర్లకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలతో కార్పొరేట్లకు ప్రజల సొమ్మును దోచిపెడుతోందన్నారు. పెన్షనర్ల, కార్మికుల సొమ్ము 10లక్షల కోట్ల నిధి వున్నా, కనీస పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తపరిచారు. కనుక రూ.1000ల కనీస పెన్షన్ ను రూ.9000 లకు పెంచి, కరువు భత్యంతో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు.
సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్.అమరయ్య శాస్త్రి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కు విరుద్ధంగా హయ్యర్ పెన్షన్ అమలు విధానాన్ని విస్మరించి దామాషా పద్ధతి పేరుతో 30 శాతం తక్కువగా ఇస్తూ కేంద్రం మోసం చేస్తున్నదని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు వ్యతిరేకంగా ఇటీవల చేసిన పెన్షన్ అమెండ్ మెంట్ యాక్ట్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ధర్నానుద్దేశించి కృష్ణా జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, బీడీఆర్ రెడ్డి, మెడికల్ రిప్స్ నాయకులు రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎఫ్ కార్యాలయం ద్వారా ప్రధాని మోడీకి, కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ మాన్సుక్ మాండావియా, సెంట్రల్ పీఎఫ్ కమిషనర్ కు వినతిపత్రాలు పంపారు. అనంతరం ఆర్పిసి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీషా ద్వారా వినతిపత్రం పంపారు.

# ఏపీ రైతులకు శుభవార్త

- రైతులకు యూరియా అవసరాల దృష్ట్యా రాష్ట్రానికి 10,800 మెట్రిక్ టన్నుల యూరియాను ఒరిస్సా లోని ధమ్రా పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసిన కేంద్రం
- రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురుచూస్తున్న జిల్లాలకు యూరియాను యుద్ధప్రాతిపదికన పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు
- అదేవిధంగా గంగవరం పోర్ట్ కి 15,000 మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబర్ 6వ తేదీకి, కాకినాడ పోర్ట్ కి 30,000 మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబర్ రెండో వారంలోపు రానుందని కేంద్రం హామీ ఇచ్చిందని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు
- ఈ సీజన్ కి యూరియా పుష్కలంగా లభిస్తుందని వెల్లడించిన మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, ఎల్లో సింగం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖరీఫ్ కాలానికి యూరియా కొరకు రాష్ట్ర ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర రసాయన మరియు ఎరువుల మంత్రితో సంప్రదింపులు జరుపగా ఒరిస్సా రాష్ట్రంలోని ధామ్ర పోర్ట్ వద్ద ఉన్నటువంటి యూరియా నిల్వలలో నుండి మన రాష్ట్రానికి 10,800 మెట్రిక్ టన్నులను కేంద్రం కేటాయించింది. వెంటనే రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కావాల్సిన జిల్లాలకు ఈ యూరియాను పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఇవే కాకుండా రెండు రోజులు క్రితం తమిళనాడులోని కరైకల్ నౌకాశ్రయానికి చేరుకున్న వెంటనే రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కావాల్సిన జిల్లాలకు ఈ యూరియాను పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఇవే కాకుండా రెండు రోజులు క్రితం తమిళనాడులోని కరైకల్ నౌకాశ్రయానికి చేరుకున్నకోరమండల్ వారి యూరియా నుండి రాష్ట్రానికి 8100 మెట్రిక్ టన్నుల ఎరువుల కేటాయింపులు జరిగాయని, ఈ మొత్తం యూరియా ఎరువులను ఆయా ప్రాంతాల యొక్క అవసరం దృష్టిలో ఉంచుకొని త్వరితగతన సరఫరా చేయడానికి వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కాకినాడ నౌకాశ్రయానికి సెప్టెంబర్ 6వ తేదీకి 5 యూరియాలతో కూడిన నౌకలు కోరమండల్ కంపెనీ తరపున రానున్నాయని, అలాగే విశాఖపట్నం గంగవరం నౌకాశ్రయానికి ఐపీఎల్ కంపెనీ వారి తరపున మరొక మూడు నౌకల్లో యూరియా సెప్టెంబర్ రెండవ వారంలో రానుందని వీటన్నింటిని కూడా రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులందరికీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినటువంటి కేటాయింపులు కేంద్ర ప్రభుత్వం ద్వారా చేయించి వాటిని వెంటనే రైతు సోదరుల అవసరాలకు తగినట్లుగా సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.రైతు సోదరుల అవసరాలకు తగినట్లుగా సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. రైతు సోదరులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మరియు వారి పంటల అవసరం మేరకు యూరియాని సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు. యూరియాను రాష్ట్రానికి వచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పార్టీ బలోపేతమే ప్రథమ కర్తవ్యం...

- వైసీపీ తోడేళ్ల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి....
- జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఎం.ఎస్.రాజు వ్యాఖ్య



**పుట్టపర్తి :ఎల్లో సింగం ప్రతినిధి :** తెలుగుదేశంపార్టీని జిల్లాలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాల్సిన అవసరం ఉందని పుట్టపర్తి జిల్లా సమన్వయకమిటీ సమావేశంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు అన్నారు. పుట్టపర్తిలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన హిందూపురం పార్లమెంటు విస్తృతస్థాయి కమిటీ సమావేశం, జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఎం.ఎస్.రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.....

జిల్లాలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోంది. వైసీపీ తోడేళ్ల గుంపు వీటిని తట్టుకోలేక ప్రజలను ప్రక్కదారి పట్టించేలా దుష్ప్రచారాలు చేస్తున్నాయి. ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితి లేదు. కానీ తెలుగుదేశంపార్టీ, కూటమి పార్టీలు కూడా ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి ఏంటి అనే విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలతో మమేకమై ఉండాలి. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. పుట్టపర్తి జిల్లాలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను. జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, మంత్రి నారా లోకేష్ గారు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారధి గారు సైతం జిల్లా అభివృద్ధికి విశేష సేవలందిస్తున్నారు. జిల్లా మంత్రి సవితమ్మ సైతం జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రయత్నిస్తున్నారని ఎం.ఎస్.రాజు గారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పల్లె రఘునాథరెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిరిడి సాయిబాబా కి అభిషేకం పూజలు చేసిన

## ఏపీ టూరిజం బోర్డు మెంబెర్ సుధారాణి



**శృంగవరపుకోట, బొడ్డవారఎల్లో సింగం ప్రతినిధి :** శృంగవరపుకోట పట్టణ కేంద్రం లో గల జీసీసీ రోడ్డు నుంచి పెదకండేపల్లి వెళ్ళే మార్గం లో ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా ఆలయ వార్షికోస్త్వం సందర్భంగా సాయినాధునికి అభిషేకం చేసి పూజలు చేసిన రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ , వైస్ ఎంపీపీ శ్రీమతి శ్రీమతి ఇందుకూరి సుధారాణి , ఎంపీపీ సండి సోమేశ్వరరావు , మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి ,ఎంపీటీసీలు వాకాడ సింహాచలం , వబ్బిన సతీష్ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలు, షేర్లు ఇస్తామని మోసం చేసిన జిందాల్ యాజమాన్యం ను అరెస్ట్ చేయాలి : జిందాల్ నిర్వాసితులు.



**విజయనగరం, బొడ్డవారఎల్లో సింగం ప్రతినిధి :** జిందాల్ నిర్వాసితుల నిరసన 65 వ రోజుకు చేరింది.నిర్వాసితులు తమ భూమిని ప్రభుత్వం %జీూఔ-ూశ్రీబఎఱఅఱబఎ జశీఎజూఖఅం% కోసమని 2007-2008 లో తీసుకుని, భూమి విలువ కి సమానమైన షేర్ లు ఇస్తామని ,ఉద్యోగాలు ఇస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చారు అని తెలిపారు. షేర్లు కేటాయించడం ద్వారా కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యులమవుతామని, కంపెనీ అభివృద్ధి చెందితే, షేర్ విలువ పెరుగుతుందని, ప్రస్తుతానికి %జీూఔ% స్టీల్ యొక్క రూ.10 ముఖ విలువ షేరు ధర సుమారు రూ.1200/- ఉందని, ఈ క్రమంలో %జీూఔ% అల్యూమినియం యొక్క షేరు కూడా 3 సంవత్సరాల తర్వాత కనీసం రూ.100/-కి తక్కువగా ఉండదని, అంటే భూమి కోల్పోయిన వారికి ఇచ్చే షేరు విలువ 3 సంవత్సరాల తర్వాత కనీసం 10 రెట్లు పెరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కంపెనీ భూమి కోల్పోయిన వారికీ దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేందుకు ఈ షేర్లను అందిస్తోంది అని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారు అని తెలిపారు. తాము మరియు కుటుంబ సభ్యులు అందరూ కలసి షేర్ ల వలన కలిగే ప్రయోజనాల ను ను దృష్టి లో ఉంచుకుని తమ భూములు ఇవ్వడానికి అంగీకరించాము అని తెలిపారు. భూమి కోల్పోయినా,ఇల్లు కోల్పోయినా ప్రతీ కుటుంబము లో ఉద్యోగము ఇస్తామని చెప్పి నాటి నుండి నేటి వరకు ఇల్లు కోల్పోయిన వారిలో ఒక్కరికి కూడా భూమి కోల్పోయినా,ఇల్లు కోల్పోయినా ప్రతీ కుటుంబము లో ఉద్యోగము ఇస్తామని చెప్పి నాటి నుండి నేటి వరకు ఇల్లు కోల్పోయిన వారిలో ఒక్కరికి కూడా ఉద్యోగము ఇవ్వలేదు అని అన్నారు.జిందాల్ కంపెనీ చెప్పిన మాయ మాటలు నమ్మి ఘోరం గా మోసపోయాము అని అన్నారు. షేర్ డబ్బులు కలెక్టర్ గారు ఇవ్వాలి అంటూ ,3 సంవత్సరాల తర్వాత కనీసం 10 రెట్లు పెరుగుతుందన్న తమ షేర్ డబ్బులు 18 సంవత్సరాల కాలానికి ఎంత అవుతుందో లెక్కించి ఇవ్వాలి అంటూ డిమాండ్ చేసారు మరియు తమకు ఉద్యోగాలు ,షేర్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసిన కంపనీ యాజమాన్యం ను తక్షణమే అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు.

# అధికారం ఉందని విర్రవీగం..చీమకు కూడా హాని చేయం

## మా ప్రభుత్వం వచ్చాక అన్యాయాలు, అక్రమాలకు పూర్తిగా చెక్ పెట్టాం

ఎవరైనా పొరపాట్లు చేసినా సరికాదని మందలిస్తాం
మనుబోలు మండలం వీరంపల్లికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
నెల్లూరులోని వేదాయపాళెంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ నేతలకు కండువాలు కప్పి టీడీపీలోకి ఆత్మీయ ఆహ్వానం పలికిన సోమిరెడ్డిటీడీపీలో చేరిన వారిలో వీరంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు తురిమెర్ల రఘురామిరెడ్డి, ప్రస్తుత ఎంపీటీసీ సభ్యులు తాటిపర్తి రాఘయ్య, పంచాయతీ వార్డు సభ్యుడు పలగాని శేషురెడ్డి, ముఖ్య నాయకులు తురిమెర్ల మస్తాన్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నరసారెడ్డి, దగ్గవోలు రామచంద్రారెడ్డి, పలగాని పుష్యంత్ రెడ్డి, పంట మనోహర్ రెడ్డి, జెట్టి ఆదినారాయణ రెడ్డి, సునీల్ రెడ్డి, యద్దలపూడి సుబ్రహ్మణ్యం మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్
మనుబోలు మండలం వీరంపల్లికి చెందిన ముఖ్య నాయకులు టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉంది వైసీపీ మండల ఉపాధ్యక్షుడు, వీరంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు తురిమెర్ల రఘురామిరెడ్డి, ఎంపీటీసీ తాటిపర్తి రాఘయ్య, వార్డు సభ్యులు పలగాని శేషురెడ్డితో పాటు 13 మంది ముఖ్య నాయకులు టీడీపీలో చేరారు గత ఎన్నికల్లో వీరంపల్లిలో నాకు 300కి పైగా ఓట్ల మెజార్టీ వచ్చింది...వీరి చేరికలతో టీడీపీ మరింత బలోపేతమవుతుంది వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు మండలాల పరిధిలో టీడీపీ ఘనవిజయం సాధించేలా బలోపేతం చేసుకుంటున్నాం మేం అధికారంలో ఉన్న సమయంలో చీమకు సైతం అన్యాయం జరగనివ్వం..చేతనైతే సాయం చేస్తాం..లేదంటే సర్దిచెబుతాం వైసీపీ ఐదేళ్ల పాలనలో అనేక అరాచకాలు జరిగాయి..అమాయకులు ఆస్తులు కోల్పోయారు..పూల తోటలు ఎండబెట్టుకున్నారు.. భూములు బీడు పెట్టుకున్నారు...రొయ్యల గుంతలు తెగ్గొట్టడంతో కోట్ల రూపాయలు నష్టపోయిన వారు కూడా ఉన్నారుటీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక అన్యాయాలు, అక్రమాలకు ఫుల్ స్టాప్ పడింది..వ్యవస్థలన్నీ గాడిలో పడుతున్నాయి రీసర్వే పేరుతో భూముల రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేశారు..ప్రధానంగా టీడీపీ సానుభూతి పరులను లక్ష్యంగా చేసుకుని రికార్డుల్లో పేర్లను తొలగించడం, విస్తీర్ణం తగ్గించడం, 22ఏలో పెట్టడం చేశారు ఆ లోపాలన్ని సరిదిద్దేందుకే చాలా సమయం పడుతోందివెంకటాచలం మండలం కాకుటూరులో ఎకరా రూ.2.50 కోట్ల విలువ చేసే 15 ఎకరాల భూముల రికార్డులతో గుడ్లూరు తహసీల్దార్ కార్యాలయంలో కూర్చుని మార్చేశారు రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు, మరుపూరులో 57 ఎకరాలు, సూరాయపాళెంలో 36 ఎకరాలను, కొమ్మలపూడిలో 19.20 ఎకరాలు, సర్వేపల్లిలో 6.30 ఎకరాలు, వావిలేటిపాడులో 4.20 ఎకరాలు కాజేశారు ఇప్పుడు టీడీపీ అధికారంలో ఉందని వైసీపీ నాయకుల భూములు లాక్కుని మా పార్టీ వాళ్లకు ఇస్తామా ఎవరైనా పొరపాట్లు చేసే ప్రయత్నం చేసినా సరికాదని మందలిస్తాం...కానీ ప్రోత్సహించం




# జిల్లాలో యూరియా కొరత లేదు

## అక్రమ నిల్వల పై నిఘా ఉంచండి జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం, ఎల్లో సింగం ప్రతినిధి :

జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, జిల్లాకు సరిపడా యూరియా ఇప్పటికే అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పష్టం చేసారు. సోమవారం పిజిఆర్ఎస్ అనంతరం అధికారులతో, తహసిల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాకు 36 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా 32 మెట్రిక్ టన్నుల వరకు పంపిణీ చేయడం జరిగిందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. అయితే భవిష్యత్ అవసరాల కోసమని రైతులు అదనంగా యూరియా ను తీసుకొని నిల్వ చేస్తున్నట్లు తెలుస్తోందని, దీనిని అరికడితే రైతులందరికీ యూరియా సరిపోతుందని తెలిపారు. ఆర్.స్.కే స్థాయి లో రైతు ఎంత పంట వేసారు, ఎంత యూరియ అవసరం అవుతుంది, ఎంత యూరియా తీసుకున్నారు, ఎంతవరకు నిల్వ ఉంచారు అనే విషయాలను సమగ్రంగా విశ్లేసించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఎంత వినియోగించాలి , ఎలా వినియోగించాలి అనే విషయాల పై రైతులకు ఆర్.బి.కే సిబ్బంది అవగాహన కలిగించాలని తెల్పారు. ఎరువుల పర్యవేక్షణ కు మండల స్థాయి లో తహసిల్దార్, ఎస్.హెచ్.ఓ , డి.టి లను బృందంగా నియమించడం జరిగిందని, వీరు



నిత్యం మండలాల్లో పర్యటించి, అక్రమ నిల్వల పై నిఘా ఉంచాలని, ఇప్పటికే విజిలెన్సు వారు కేసు లు నమోదు చేస్తున్నారని, మండల ప్రత్యేకాధికారులు మండల బృందాలను సమీక్షించాలని తెలిపారు. అధిక నిల్వలు లేకుండా చూడాలని, ఎరువుల కొరత అనే మాట వినపడకూడదని , ఎరువుల పైగట్టి నిఘా ఉంచాలని సూచించారు.

# పిజిఆర్ఎస్ కు 188 వినతులు

### వినతులను చూడకుండా ఉన్నా , గడువు దాటి ఉన్నా ఆ అధికారిపై చర్యలు తప్పవు -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం, ఎల్లో సింగం ప్రతినిధి :

ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులను లాగిన్ లో అధికారులు ఎప్పటికప్పుడు చూడాలని, ఇంకనూ చూడవలసిన కాలం లో ఎప్పుడు చూసినా సున్నా కనపడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. సోమవారం పిజిఅర్ఎస్ లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలని , లేని యెడల సంబందిత అధికారి పై చర్యలు తప్పవని



హెచ్చరించారు . సోమవారం పిజిఆర్ఎస్ కు 188 వినతులు అందాయి. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, విజయనగరం డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర రావు, ప్రమీల గాంధీ, మురళి జల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 188 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 68 వినతులు అందాయి. పంచాయతిశాఖ కు 10 , పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 40 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 07 , విద్యా శాఖకు 12 , హౌసింగ్ కు 02 , వైద్య శాఖకు 05 , విద్యుత్ శాఖకు 07 అందగా మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

# కంత్రి వీఆర్వో...?

## పిట్ట కొంచెం - అవినీతి ఘనం..?

**- ఫేక్ పట్టాలు హల్ చల్....!**

**- తూచ్... ఇది నా సంతకం కాదు...!**

బొబ్బిలి బ్యూరో, పార్వతీపురం
ఎల్లో సింగం ప్రతినిధి :




భూమి కబ్జాలు, నకిలీ పట్టాలు, పార్జరీ సంతకాల దందా.. ఇవన్నీ కలిసి పార్వతీపురం పురపాలక పరిధిని అవినీతి కేంద్రంగా మలుస్తున్నాయి. వీఆర్వో స్థాయి అధికారుల సంతకాలు నకిలీగా వాడుతున్నారన్న వార్తలతో ప్రజలు ఏమి జరుగుతుంది? అని ఆశ్చర్యపోతున్నారు. స్థానికులు గట్టిగా ప్రశ్నిస్తున్నా, అధికారులు మాత్రం తూచ్ ఇది నా సంతకం కాదు..? అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**ఫేక్ పట్టాల సంచలనం..**

ప్రభుత్వం నిర్వాసితులకు ఇల్లు పట్టాలు ఇస్తూ దేవాలయాలు, స్కూలు, పార్కులకు ప్రత్యేక స్థలాలు కేటాయించింది. ఇది అందరికీ తెలిసిన విషయమే, కానీ కొంతమంది భూ బడా నాయకులు అక్రమణదారులతో కలిసి నకిలీ పట్టాలు సృష్టించి, పవిత్రమైన దేవాలయాల స్థలాలు, ప్రజల విశ్రాంతి కోసం కేటాయించిన స్థలాలు భూ మాఫియాల చేతుల్లోకి వెళ్లేలా చేశారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పట్టాలు పంచుకున్న వారే రోడ్లపై ఫేక్ పట్టాలు పంచుకున్న వారే మళ్లీ ఒకరిపై ఒకరు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, రోడ్లపై దూషించుకోవడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ఒకే స్థలానికి ఇద్దరికీ, ముగ్గురికీ పట్టాలు తయారుచేసి పంచడమే కాకుండా ఆ పట్టాలు, అసలైనవా? నకిలీవా? అనే ప్రశ్నలతో స్థానికులు సతమతమవుతున్నారు.

**రామాలయ స్థల వివాదం**

తోటపల్లి నిర్వాసితులకు కేటాయించిన కొత్తవలస గిజబ కాలనీలో రామాలయ స్థలం ఫేక్ పట్టాల కేరాఫ్ అడ్రస్ గా మారింది. నిర్వాసితులు కాని, ఇతర ప్రాంతాలకు చెందినవారు ఈ పట్టాల ఆధారంగా కబ్జాలు చేశారని సమాచారం. దీంతో అసలు హక్కుదారులు. నిర్వాసితులు న్యాయం కోసం ఆందోళనలో ఉన్నారు.

**అధికారుల మౌనం**

మండల తహశీల్దార్, ఆర్ ఐ, వీఆర్వో సంతకాలతో కూడిన ఫేక్ పట్టాలు బయటపడుతున్నా "ఇది నా సంతకం కాదు"అంటూ అధికారులు తప్పించుకోవడం ప్రజల్లో మరింత అనుమానాలకు తావిస్తుంది. అధికారులే ఉంటే ఇంత పెద్ద దందా సజావుగా ఎలా నడుస్తుంది? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

నకిలీ పట్టాలకు చెక్ పెట్టాలి. దేవాలయం. స్కూలు. పార్కు స్థలాలను వెంటనే తిరిగి ప్రజాప్రయోజనాల కోసం కాపాడాలి. లేదంటే మేమే ఉద్యమం చేస్తాం అని నిర్వాసితులు హెచ్చరిస్తున్నారు. పార్వతీపురం ఫేక్ పట్టాల వ్యవహారం పెద్ద రాజకీయ. ప్రజా దుమారానికి దారితీస్తోంది. భూ మాఫియాలు, రెవెన్యూ మాఫియాలు చేతులు కలిపితే ఫేక్ పట్టాలే నిజం అవుతాయి అనే చర్చ స్థానికల్లో విస్తరిస్తోంది. నిజం విలువలోకి రావాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు...

# స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**- రేషన్ కంపెనీలో అవినీతిని నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్యూర్ కోడ్ తో కూడుకున్న స్మార్ట్ కార్డ్ ఉపయోగపడుతుంది**

**- రాష్ట్రంలో ఎక్కడి నుండైనా స్మార్ట్ కార్డుతో రేషన్ తీసుకునే విధానానికి నాంది పలికిన రాష్ట్ర ప్రభుత్వం**

**- లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్మార్ట్ రైస్ కార్డులు అందజేయనున్న సిబ్బంది,**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గంలో ఐదు మండలాలలో నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్ల పంపిణీకి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ నూతన స్మార్ట్ రైస్ కార్డుల విధానంతో ఇప్పటివరకు రేషన్ డిపోల ద్వారా పంపిణీ లో అక్రమాలు నిలువరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన వ్యవస్థ ప్రవేశ పెట్టిందని అంతేకాకుండా రాష్ట్రంలో ఎక్కడి నుండైనా రేషన్ సరుకులు పొందే విసులుబాటు కల్పించిందని తెలిపారు అంతేకాకుండా నూతన దరఖాస్తులకు కూడా కొత్త స్మార్ట్ రైస్ కార్డ్స్ వస్తాయని ఈ విధానం ద్వారా స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసిన బయోమెట్రిక్ ఐరిస్ గుర్తింపు లతో సరుకులను పంపిణీ చేసిన నేరుగా సమాచారం ఎప్పటికప్పుడు కేంద్ర సర్వీస్కు చేరవేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు ఈ డిజిటల్ కార్డు ఎన్టీఆర్ వైద్య సేవా మరియు మహిళలకు స్త్రీ శక్తి పథకానికి ఉపయోగపడతాయని దీనిని రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సత శాతం అమలు చేసి కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం చూపించామని అన్నారుఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, పిఎసిఎస్ చైర్మన్ కోళ్ల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, ప్రధాన



కార్యదర్శి కనకాల శివ, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర అయ్యారక సాధికార కన్వీనర్ బంగారం రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, వార్డ్ మెంబర్ కర్రి సూర్య నూకరాజు, కొత్తవలస మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్, విశాఖ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చిన్న రాము, కొరుపోలు అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పప్పు అప్పలరాజు, పొన్నగంటి శ్రీనివాసరావు, విన్నకోట వీర్రాజు, మారడబూడి చిన్నిలు, అమరపల్లి శ్రీను, బోనీ తిరుపతిరావు, గంగారపు శ్రీను, యువ నాయకులు పంచదార్ల శ్రీను, బొబ్బిలి రమణ, బంగారు అప్పారావు, రెవెన్యూ సిబ్బంది మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు...లి

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబినాయన...

బొబ్బిలి ఎల్లో సింగం..,

నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం ఉదయం 10 గంటలకు కళాభారతి ఆడిటోరియం నందు బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాలకు సంబం ధించిన కార్డుదారులకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన రేషన్ కార్డు దారులకు క్యూఆర్ ఆధారిత రైస్ కార్డులను పంపిణీ చేశారు.. బొబ్బిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ..

బొబ్బిలి పట్టణ, మండలానికి:35,285...

రామభద్రపురం మండలానికి:-15,020..

బాడంగి మండలానికి:-14,420%౩

%తెర్లాం మండలానికి:- 18,233...

బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న 195 రేషన్ డిపోలకు 82,958 స్మార్ట్ కార్డులను పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు..

ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహాశీల్దార్లు,సీఎస్ డీటీలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి నాయుడు, అల్లాడ భాస్కరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, అధికారులు, రేషన్ కార్డుదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ..

## డిప్యూటేషన్ తక్షణమే రద్దు చేయాలి



సీతంపేట ఆగస్ట్ 25(ఎల్లో సింగం)

మందస మండలం పట్టులోగాం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు చింతాడ రాజేశ్వరి డిప్యూటేషన్ ను తక్షణమే రద్దు చేయాలని దళిత, ఆదివాసీ ప్రజా సంఘాలుడిమాండ్ చేశాయి. ఈమేరకు సోమవారం సీతంపేట ఐటిడిఏ లోనిర్వహించిన ప్రజాదర్బార్లో దళిత, ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పివో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్కూల్ కమిటీ ఛైర్మన్ సవరలక్ష్మీనారాయణ, మందస మండలంగిరిజన సంఘం జిల్లా నాయకులు సవర ధర్మారావు, నాయకులుఇప్పిలి, చంద్రశేఖర్, బి.మురళీ, కులనిర్మూలన పోరాట సమితి జిల్లాఅధ్యక్షుడు బెలమర ప్రభాకర్, దళిత సంఘాల జెఎసి జిల్లా ఉమ్మడిశ్రీకాకుళం జిల్లా కన్వీనర్ దుర్గాసి గణేష్, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్కా కృష్ణయ్య, కోత ధర్మారావు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రాకోటి రాంబాబులుచింతాడ రాజేశ్వరి పైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గిరిజన సంఘాలుఎలాంటి పిర్యాదులు చేయకపోయినా ఆమెపై చర్యలు తీసుకోనిబుడంభో ఆశ్రమ పాఠశాలకు డెప్యూటేషన్ వేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆదివాసీ విద్యార్థుల ఆత్మగౌరవాన్ని భంగం కల్గించినఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలన్నారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 25 :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను సంఘవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు శృంగవరపుకోట నియోజకవర్గానికి అన్న క్యాంటీన్ కేటాయించిందని పనులు ప్రారంభమై నిర్మాణం కూడా సర్వేకంగా సాగుతున్నందున త్వరలో కొత్తవలస మండలం తో పాటు ఎల్ కోట జామి సబ్బవరం కోటపాడు మండలాలకు చెందిన ప్రజలకు ఈ అన్నా క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు రత్నాజీ , పీఎసిఎస్ చైర్మన్ కోళ్ల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర అయ్యారక సాధికార కన్వీనర్ బంగారం రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, వార్డ్ మెంబర్ కర్రి సూర్య నూకరాజు, కొత్తవలస మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్, విశాఖ పార్లమెంట్



కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చిన్న రాము, కొరుపోలు అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పప్పు అప్పలరాజు, పొన్నగంటి శ్రీనివాసరావు, విన్నకోట వీర్రాజు, మారడబూడి చిన్నిలు, అమరపల్లి శ్రీను, బోనీ తిరుపతిరావు, గంగారపు శ్రీను, యువ నాయకులు పంచదార్ల శ్రీను, బొబ్బిలి రమణ, బంగారు అప్పారావు, రెవెన్యూ సిబ్బంది మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## 46వ డివిజన్ పరిధిలో మట్టి వినాయక ప్రతిమలు మరియు వినాయక వ్రత కల్పం పుస్తకాలు పంపిణీ

విజయనగరం : ఆగస్టు:25: ఎల్లో సింగం న్యూస్ ..



39 వ డివిజన్ లో విజయనగరం శాసన సభ్యులు శ్రీపూసపాటి అధితి విజయలక్ష్మి గజపతి రాజు ఆదేశాలు మేరకు,వినాయక చవితి సందర్భంగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 46వ డివిజన్ పరిధిలో మట్టి వినాయక ప్రతిమలు మరియు వినాయక వ్రత కల్పం పుస్తకాలు పంపిణీ చేసిన డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి భీమునిపట్నం సుకన్య గారు %ఔ/శీ% మాతా బుజ్జి మరియుతెలుగుదేశం పార్టీకుటుంబసభ్యులు తో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

## బాపట్లలో నిర్వహించిన పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం

బాపట్ల ఎల్లో సింగం ప్రతినిధి

బాపట్లలో నిర్వహించిన పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు మరియు మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు, శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, శాసనమండలి సభ్యులు మరియు చీఫ్ విప్ శ్రీమతి పంచుమర్తి అనూరాధ గారు, జిల్లా ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ గారు, ఆనంద్ బాబు గారు, విజయ్ కుమార్ గారు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు మరియు ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నాను. ఈ సందర్భంగా పరిశీలకులతో కలిసి పార్లమెంట్ కమిటీ, అనుబంధ కమిటీ, సాధికార కమీటల నుంచి ప్రతిపాదనలను స్వీకరించడం జరిగింది. కమిటీల ప్రతిపాదనలను పార్లమెంట్ పరిశీలకులు అధ్యయం చేసి అధిష్టానానికి నివేదిస్తారు. బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా




మల్చేందుకు కలిసికట్టుగా పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది.

# పేరూరు ప్రాజెక్టుకు సాగునీరు అందించే పనులు ప్రారంభించండి

**- భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం ఆరేళ్లుగా ఎదురు చూస్తున్నారు**

**- హంద్రీనీవా ద్వారా గొలుసు కట్టు చెరువులకు నీరు అందించండి**

**- డిఆర్సి సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- జాకీ స్థానంలో రేమండ్స్ వచ్చేలా చూసినందుకు కృతజ్ఞతలు**

పేరూరు ఎల్లో సింగం ప్రతినిధి :-

జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు ప్రాజెక్టుకు సాగునీరు అందించే పనులు త్వరగా ప్రారంభించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత డిఆర్సి సమావేశంలో ప్రస్తావించారు. అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం జరగ్గా.. ఇన్ చార్జ్ మంత్రి టీజీ భరత్, మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. 2018 జనవరి 24వ తేదీన దావోస్ నుంచి 804కోట్ల నిధులతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ కు 4లిఫ్ట్ ల ద్వారా 54కిలోమీటర్లు కాలువ నిర్మాణంతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్లు నిర్మించేలా జీవో ఇచ్చారన్నారు.. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పనులు ప్రారంభించి..30శాతం కాలువ పనులు, లిఫ్ట్ పనులు చేశారన్నారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత తోపు ప్రకాష్ రెడ్డి పుట్టకనుమ క్యాన్సిల్ చేసి కొత్తగా ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ ప్రాజెక్టులు నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి ఒక ఎకరా భూమి కూడా సేకరించలేదన్నారు. అంతే కాకుండా ప్రాజెక్టు కోసం సుమారుగా ఒక వెయ్యి ఎకరాలకు పైగా భూములు ఇచ్చిన 4 వందల మంది రైతులకు సుమారు 57 వందల మంది రైతులకు సుమారు 57 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా..7.50 కోట్లు చెల్లించారన్నారు. ఇంకా 50 కోట్లు చెల్లించవలసి ఉండగా... ఇందులో 12.69 కోట్లు టోకెన్ కొట్టినా.. రైతుల ఖాతాలోకి జమ కాలేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పై నమ్మకంతో భూములు ఇచ్చారని ఆ రైతులు ఆరేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వెంటనే ఈ పరిహారం మంజూరు చేయడంతో పాటు పనులు ప్రారంభించాలని మంత్రులు, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు... రాప్తాడు నియోజకవర్గంలో రైతులు సహకరించారని.. అయితే వారికి హామీ ఇచ్చిన విధంగా గొలుసు కొట్టు చెరువులకు నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. రాప్తాడులో గతంలో జాకీ పరిశ్రమ తీసుకువస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక తోపు సోదరులు కమీషన్ల కోసం బెదిరించి వారిని వెళ్లగొట్టారన్నారు. అదే స్థానంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా రేమాండ్స్ పరిశ్రమ తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు అయితే ఈ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.




జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖ అధికారులు ఎమ్మెల్యే అడిగిన వాటిపై వివరణ ఇచ్చారు. మరోవైపు రాప్తాడు సమీపంలో ప్రసన్నాయపల్లి వైపు వెళ్ళు పండమేరు వంక పై నిర్మించిన పైపు కల్వర్ట్ 2024 నవంబర్ లో వర్షాలకు పూర్తిగా కొట్టుకు పోయిందన్నారు. ఈ రహదారిలో పండమేరు వాగు పై బ్రిడ్జి నిర్మించాలన్నారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి - రాచానపల్లి రోడ్డు నుండి ఐదుకల్లు సదాశివన్ కాలనీ వరకు సిసి రోడ్డును వేయుటకు ప్రతిపాదనలు పంపామని.. ప్రస్తుతం ఇది ఏ స్థితిలో ఉందని ఆమె అడిగారు. అన్-కనెక్టెడ్ ఎస్టి గ్రామాలకు ఆత్మకూరు మండలం గొరిదిండ్ల నుండి గొరిదిండ్ల తండా వరకు , ఆత్మకూరు-పేరూరు రోడ్డు నుంచి పాపంపల్లి వరకు, సింగంపల్లి నుండి సింగంపల్లి తండా వరకు బిటి రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని అది కూడా ఏ స్థితిలో ఉన్నాయో చెప్పాలన్నారు.

# కార్యకర్తలే వెన్నెముక

## పార్టీకి జీవం... టీడీపీ గుండె నాడులు!

**- కార్యకర్తలే టీడీపీకి కొండంత బలం: పల్లె రఘునాథ్ రెడ్డి**

**- పనిచేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తాం: పల్లె సింధూర రెడ్డి**

**- జిల్లా కమిటీ ఎన్నిక పారదర్శకంగా -అన్ని వర్గాలకు ప్రాధాన్యత**

**- కూటమి విజయంలో కార్యకర్తల పాత్ర అపూర్వం**

**- బాలకృష్ణ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గోల్డ్ ఎడిషన్ - అభినందనలు**

సత్యసాయి/పుట్టపర్తి ఎల్లో సింగం ప్రతినిధి

సత్యసాయి పుట్టపర్తి జిల్లా టిడిపి జిల్లా టీడీపీ కమిటీ ఎన్నికపై పుట్టపర్తి టిడిపి జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు అంజనప్ప అధ్యక్షతన సోమవారం హిందూపురం పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర హిందూపురం పార్లమెంట్ కమిటీ సభ్యులుగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కమిటీ సభ్యులుగా అగ్రిమిషన్ రాష్ట్ర వైస్ చైర్మెన్ మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి పార్టీ అధ్యక్షులు అంజనప్ప ,సత్యసాయిజిల్లా ఎమ్మెల్యేలు రాష్ట్రమంత్రి సవిత ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి ,పరిటాల సునీత , ఎమ్మెస్ రాజు ,కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప , ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ,ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ తో పాటు టిడిపి అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు టీజీ భరత్ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు , మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అన్నారు. వైసీపీ పాలల్లో అనేక క్రమ కేసులు బనాయించినప్పటికీ వాటన్నింటిని తట్టుకొని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల్లా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి కార్యకర్తలు ప్రతి ఎన్నికల్లో అండగా ఉన్నారని అందుకు ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి ,వేధించినప్పటికీ వాటికి ఏమాత్రం భయపడకుండా టిడిపి విజయమే ధ్యేయంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం టిడిపి కార్యకర్తలు పని చేశారని తెలిపారు. పార్టీకి పనిచేసిన ప్రతి కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి అలాంటివారికి ప్రభుత్వంలో పెద్దపీట వేసిందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు మరువలేమని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ ,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ పెద్దపీట



వేస్తుందని తెలిపారు. టిడిపి జిల్లా కమిటీలో ఎంతో పారదర్శకంగా అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పించేలా పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీ వేసి జిల్లా టీడీపీ అధ్యక్షునితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులను ఎంపిక చేస్తోందని తెలిపారు . సామాన్య కార్యకర్తలకు కూడా టీడీపీపార్టీ గుర్తించి ఈ కమిటీల్లో ఎంపిక చేసి పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఎంతో నిబద్ధతతో ,క్రమశిక్షణకు పెద్దపీట వేసిందని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. అదే విధంగా సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్లు సినీ రంగ ప్రస్థానం చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ గారికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకే గోల్డ్ ఎడిషన్లో చోటు సంపాదించడం ఎంతో అభినందనీయమని ఆయనకు ప్రత్యేకంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, టిడిపి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఇతర వర్గాల పేద పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేపట్టిందని తెలిపారు. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదిలోపే అమలు చేసి సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని కొనియాడారు. కార్యకర్తల కష్టంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కార్యకర్తలే టీడీపీకి కొండంత బలం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. సీని అగ్రహీరో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఓల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో యూకే గోల్డ్ ఎడిషన్లో చోటు సంపాదించినందుకు ఎమ్మెల్యే బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రజా ప్రతినిధులు టిడిపి మండల కన్వీనర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు, బూత్ కమిటీ యూనిట్ ఇన్చార్జిలు ,క్లస్టర్ ఇంచార్జిలు ,కార్యవర్గ సభ్యులు పార్టీ అనుబంధ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆది కర్మయోగి

## అవగాహనా కార్యక్రమాన్ని వక్రీకించవడం తగదు. పిఓ కట్టా సింహాచలం



**రంపచోడవరం ఆగస్టు 25(ఎల్లో సింగం ప్రతినిధి):**
ఆదివాసీ గ్రామాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మందిని ఆది కర్మయోగిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలు మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్తాయి వరకు శిక్షణా కార్యక్రమంలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా రంపచోడవరం డివిజనులో ఈ నెల ఆగష్టు 19 నుండి 21 వరకు బ్లాక్ లెవెల్ అధికారులకు మూడు రోజులు శిక్షణా తరగతులు ఐటీడీఏ, రంపచోడవరంలో నిర్వహించమని ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీఓలు, సీడీపీఓలు, వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారని, కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కూడా హాజరై ఆది కర్మయోగి గ్రామాల విజన్ ప్రణాళికలు తయారీపై పలు సూచనలు చేసారన్నారు. అనంతరం ఆగష్టు 22, శుక్రవారం రంపచోడవరం వైటిసిలో మండలస్తాయి అధికారులకు, గ్రామ సచివాలయం సిబ్బందికి ఆది కర్మయోగి కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి రంపచోడవరం ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు తయారీ చేయడంలో శిక్షణా ఇవ్వడం జరిగిందని దానిలో భాగంగా శిక్షణా తరగతులకు హాజరైన వారికీ గ్రామ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిష్కారం చూపే క్రమంలో ముఖ్యంగా సిబ్బంది వ్యక్తిగత టాలెంట్ గుర్తించేందుకు కొన్ని ఆక్టివిటీసు, పజిల్స్, మెటల్ ఎబిలిటీ, పాటలు, నృత్యలు తదితర కార్యక్రమాలు బ్లాక్ లెవెల్ అధికారులు శిక్షణలో భాగంగా సిబ్బందికి చేసి చూపించి అవగాహన కల్పిస్తే దానికి అధికారులు నృత్యలు చేసారని వక్రభాష్యం చెప్పడం తగదని ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం అన్నారు. సందర్భంగా ప్రెస్ నోట్ విడుదల చేస్తూ శుక్రవారం, ఆగష్టు 22 జరిగిన ఆది కర్మయోగి కార్యక్రమం పూర్తిగా అధికారికంగా ఐటీడీఏ, రంపచోడవరం ఆధ్వర్యంలో జరిగిందని, అధికారులు ఎవరు పొరపాటు చేయలేదని, ప్రభుత్వ కార్యక్రమాన్ని వక్రీకరించవద్దని, ఈ కార్యక్రమంలో అత్యధిక శాతం ఆదివాసీ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఉన్నారని సింహాచలం గుర్తు చేసారు

# భక్తి శ్రద్ధలతో.. శ్రీ వర్ధమాన మహావీరుని జయంతి ఉత్సవాలు

**,- ఉపవాస దీక్షలతో ఎనిమిది రోజులపాటు.. ఉత్సవాలు కొనసాగింపు...**

**- మహావీరుని జీవిత వృత్తాంతం.. ప్రతి జైన మతస్తునికి.. కంటా పాఠం...**

**- జైన ఆలయ ట్రస్టు సభ్యులు జయంతి లాల్ జైన్, రమేష్ బండారి జైన్, అరవింద్ జైన్**





**కర్నూలు ఆగస్టు 25 /ఎల్లో సింగం**
కర్నూలులో పూజా పున స్కారలతోజైనుల ఇష్ట దైవమైన 24వ తీర్థంకరుడు శ్రీ వర్ధమాన మహావీరునీ జయంతి మహెూత్సవాలు కర్నూలు నగరం, పాతబస్తీ బొంగుల బజార్ జైన శ్వేతాంబర్ మూర్తి పూజన్ సంగ్ మహాలయంలో భక్తిశ్రద్ధలతో జైనులు నిర్వహించారు. భక్తుల కఠోర దీక్షతో భక్తి శ్రద్ధలతో భాజ భజంత్రీలతో, పూజా వ్రతాలతో మహావీరుని జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జయంత్ లాల్ జైన్, అరవింద్ జైన్, రమేష్ బండారి జైన్, మీడియాతో మాట్లాడుతూ శ్రీ వర్ధమాన మహావీరుని జయంతి ఉత్సవాల విశేషాలను వివరించారు. వర్తమానుడు తల్లి గర్భంలో ఎన్ని రోజులు ఉన్నాడు, జ్ఞానాన్ని ఎలా సమరుపార్చన చేశాడు, సంపూర్ణ జ్ఞానిగా ఎప్పుడు బయటపడ్డాడు అనే వివరాలు భజనలు, కీర్తనల రూపంలో పూజలు ,ప్రార్థనలు చేస్తామని తెలిపారు. వర్ధమాన మహావీరుని జన్మదిన పండుగ సందర్భంగా భక్తులు పాటించే కఠిన ఉపవాస దీక్షలు 36 గంటల నిడివితో ఉంటాయని, కేవలం మంచినీరు మాత్రమే తాగి ఉపవాసం ఉంటారని వారు తెలిపారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరికి ఒకరు అభివాదం, ఆలింగణం, పాదాభివందనం చేసుకుంటూ ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దేవేందర్ జైన్ దినేష్, ప్రకాష్ లాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కి షాక్ వంద కుటుంబాలు టీడీపీ లో చేరిక....



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-**
బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల బాడంగి మండలం ఆనవరం గ్రామానికి చెందిన వంద కుటుంబాలు వైసీపీని వీ డి టీడీపీలో చేరారు. ఆనవరం గ్రామ పె ద్దలైన సిరికి సింహాచలం,బలిజిరెడ్డి రాం బాబు,వాకాడ ఎర్రంనాయుడు, పతివా డ రామకృష్ణ, వాకాడ సంజీవ్ నాయు డు,రాపాక రమణ ఆధ్వర్యంలో సోమ వారం సాయంత్రం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బేబినాయన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడు తూ ఎమ్మెల్యే బేబినాయన బొబ్బిలి ని యోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి త మను టీడీపీ వైపు ఆకర్షితులను చేసిం దని తెలిపారు,మా గ్రామ ప్రజలు బొబ్బి లి రాజుల వెంట తమ ప్రయాణం సాగిం చాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలి పారు..

# పివోను మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎంసి చైర్మన్ జి సి సి డైరెక్టర్



**సీతంపేట ఆగస్ట్ 25(ఎల్లో సింగం)**
సీతంపేట ఐటిడిఏ కు నూతన పివో గా బాధ్యత చేపట్టిన పవర్ స్వప్నిల్ జగన్నాథ్ కు సోమవారం ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి జిసిసి డైరెక్టర్ నిమ్మల నిబ్రహ్మ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈమేరకు ఐటిడిఏ ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోయి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తూర్పుకాపు స్టేట్ డైరెక్టర్ గర్భన సత్తిబాబు సీతంపేట జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం జనసేన జానీ తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత గనుకుల కిషోర్ విజయలక్ష్మి దంపతులు



**నెల్లూరు నగరం ఆగస్టు 25**
నెల్లూరు ఎ ఏం సి డైరెక్టర్ గునుకుల విజయలక్ష్మి, వారి భర్త జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దంపతులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని సోమవారం హర్నాధపురంలోని విబిఆర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ, వారి సతీమణి రమాదేవి దంపతుల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం గెలుపు కోసం గనుకుల కిషోర్ విజయలక్ష్మి దంపతులు ఎంతో కృషి చేశారు వారి కష్టానికి ఫలితంగా గునుకుల విజయలక్ష్మి కి నెల్లూరు ఏఎంసి డైరెక్టర్గా జీవో విడుదలైన సంగతి చేసేది తెలిసిందే...ఈ సందర్భంగా తెలుగుదేశం సిటీ లో కీలకంగా వ్యవహరిస్తున్న వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిసి వ్యవసాయ కమిటీలో తనకి పదవి వచ్చేందుకు సహకరించినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.

# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..**
ఆగష్టు 25, బ్రహ్మకుమారీస్ పూర్వ ముఖ్య సంచాలకులు రాజయోగిని దాది ప్రకాశమణి 18 వ పుణ్య తిది, విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా లక్ష యూనిట్ల మెగా రక్తదాన కార్యక్రమ%శీ% గత 3 రోజులుగా నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారిస్ సిస్టర్ బీకే రాజేశ్వరి తెలిపారు. దీనిలో భాగంగా బొబ్బిలి బ్రహ్మకుమారీస్ రాజయోగ సేవా కేంద్రంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సేవాకేంద్ర ఇన్ ఛార్జ్ బికె రాజేశ్వరి అక్కయ్య మార్గదర్శకత్వంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది.23 మంది సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చి మానవాళికి సార్వత్రిక సోదరభావం మరియు నిస్వార్థ సేవ యొక్క సందేశాన్ని వ్యాప్తి చేశారు. ఇది శాంతి, సామరస్యం మరియు సమాజ సంక్షేమాన్ని ప్రోత్సహించే బ్రహ్మ కుమారీల ప్రధాన సూత్రాలకు అద్దం పట్టేలా అనిపిస్తుందని అన్నారు. సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సేవాకేంద్ర ఇన్ ఛార్జ్ బికె రాజేశ్వరి అక్కయ్య మార్గదర్శకత్వంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది.23 మంది సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చి మానవాళికి సార్వత్రిక సోదరభావం మరియు నిస్వార్థ సేవ యొక్క సందేశాన్ని వ్యాప్తి చేశారు. ఇది శాంతి, సామరస్యం మరియు సమాజ సంక్షేమాన్ని ప్రోత్సహించే బ్రహ్మ కుమారీల ప్రధాన సూత్రాలకు అద్దం పట్టేలా అనిపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన హాజ రై, బ్రహ్మ కుమారీస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో చేసిన కృషిని గుర్తించి అభినందిస్తూ. భవిష్యత్తులో ఇలాంటి మానవతా కార్యకలాపాలు ఇంకా కొనసాగించాలని ప్రోత్సహించా రు.ఈ కార్యక్రమంలో అనేక మంది సేవాకేంద్ర సభ్యులు కూడా పాల్గొన్నారు...

# రేషన్ షాపుల బంద్ సిద్ధమైన రేషన్ డీలర్లు

- వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ షాపు ల బంద్
- 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్లు
- గౌరవ వేతనం, కమిషన్ పెంపు కొరకు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం (ఆగస్టు25)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ డీలర్లు సమ్మె, గౌరవ వేతనం , కమిషన్ పెంపు కొరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కీ రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన 5000 రూ.ల గౌరవ వేతనం,మరియు 300 రూ. కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో ప్రధాన డీలర్ల సమస్యలు

1. రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి.
2. దుమ్ము, దూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి.
3. బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి.
4. రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30000 చెల్లించాలి.
5. గత 10 సం.లుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి.
6. గోదాముల నుండి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల(లారీని తూకం వేసే విదంగా)ద్వారా రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగంణంలో శాశ్వత ప్రతిపదికన వే-బ్రిడ్జిలు ఏర్పాటు చేయలి.
7. పోర్టుబిలిటీ సిస్టం వచ్చినందున రేషన్ కార్డుల బైఫర్గెషన్ విదానాన్ని నిలుపుదల చేసి, కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి. అత్యవసరమయితే గ్రామీణ ప్రాంతాల్లో 800 కార్టులు, పట్టణ ప్రాంతాల్లో 1200 కార్టులకు పైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే బైఫర్గెషన్ చేయాలి.
8. కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలి.
9. ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చేపట్టే మా



ఆథరైజేషన్ రిణీవల్స్ ను ఎలాంటి రిణీవల్స్ లేకుండా శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి.
10. గోదాముల నుండి రేషన్ దుకాణాలకు చేర్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున,తరుగుదల క్రింద 2% బియ్యం కోటాను అదనంగా అందించాలి.
11. రేషన్ దుకాణాల యెక్క అద్దె ను ప్రభుత్వమే భరించాలి.
12. ఏ నెల కమీషన్ ను ఆ నెలలోనే ఇవ్వగలరు.(2, 3 నెలలుగా కమీషన్ రావాలి. కాని రావడం లేదు).
13. హైద్రాబాద్ నగరంలో "రేషన్ భవన్" నిర్మాణానికి 1000 చ.గ.ల స్థలం కేటాయించాలి.
14. రేషన్ డీలర్లలలో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలి.

ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం ముత్తయ్య , జిల్లా కోశాధికారి బానోత్ బాలు, సలహాదారుడు జి హేమచందర్ , టేకులపల్లి మండల అధ్యక్షులు ఆంగోత్ సంతులాల్ , జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్ , జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ భాగ్యమ్మ , డీలర్లు పి రాణి , కే పద్మ , అనంతరాములు , ఎస్ రాణి , వెంకటేశ్వర్లు , పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్. రామన్నపాలెంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

దేవీపట్నం ఆగస్టు 25(ఎల్లో సింగం ప్రతినిధి):

స్థానిక దేవీపట్నం మండలం, ఎస్. రామన్నపాలెం గ్రామంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు పలు కీలక అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవీపట్నం ఎస్సై షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ లు, ఆన్లైన్ లింకుల పట్ల జాగ్రత్త వహించాలని, వ్యక్తిగత మరియు బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. ఏదైనా అనుమానం వస్తే తక్షణమే పోలీసులను సంప్రదించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని ఆయన నొక్కి చెప్పారు. రోడ్డు నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.సమాజానికి పెనుశాపంగా మారిన బాల్య వివాహాలపై కూడా ఆయన ప్రసంగించారు. చట్ట ప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు, ముఖ్యంగా ఆడపిల్లలకు, మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి, అలాంటివి




ఎక్కడైనా జరిగితే వెంటనే సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.త్వరలో ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు, నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ దీపాల అలంకరణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయం నందు మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం ( ఆగస్టు 25 )

కొత్తగూడెం ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయము నందు మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది.ఈ మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరుకావడమైనది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ముందుగా ఉద్యోగులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణము పరిరక్షించుకోవడం మన అందరి ప్రాధమిక బాధ్యత అని అందులో భాగంగా ఈ మట్టి ప్రతిమలను ఉద్యోగులకు అందజేయడం జరుగుతుందని కావున ఉద్యోగులందరూ ఈ విషయాన్ని గమనించి మట్టి వినాయక విగ్రహ ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని వినాయక చవితి పండుగను జరుపుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎంతో పాటు ఏఐటియూసి యూనియన్ సెంట్రల్ కౌన్సెల్లింగ్ మెంబర్ షైక్. హుమాయూన్, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జి ఎం జి.వి.కోటిరెడ్డి, ఏరియా ఇంజెనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) కే.సుమలత, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ ) ఎన్.యోహన్, ఇతర విభాగల అధిపతులు, అధికారులు జిఎం కార్యాలయంలో పనిచేయు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులును సద్వినియోగం చేసుకోండి

### తహసిల్దార్ శివరాసుబ్బయ్య



చంద్రగిరి ఆగస్టు 25/ఎల్లో సింగం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డు రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య తెలిపారు. డిసిఎంఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు స్వగ్రామం పనపాకం పంచాయతీలో సోమవారం ఆయన కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పాత రేషన్ కార్డు స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టడం వాటి ప్రయోజనాలను తాసిల్దార్ వివరించారు. ఇదివరకే రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి తమ సిబ్బంది స్మార్ట్ రేషన్ కార్డులను వారి ఇంటికి వద్దకే చేరుస్తారని తెలిపారు. ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందని పక్షంలో మరియు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలించి అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించి ఉన్న దృశ్యా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు.ఇదివరకే రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి తమ సిబ్బంది స్మార్ట్ రేషన్ కార్డులను వారి ఇంటికి వద్దకే చేరుస్తారని తెలిపారు. ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందని పక్షంలో మరియు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలించి అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించి ఉన్న దృశ్యా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు.

జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఎటిఎం కార్డు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, రెడ్డి, ఇసురుపాటి శంకర్, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవయ్య, మేడసాని కుమార్, మిట్టపాలెం మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాకాల పంచాయతీలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

- స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని
- ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు.
- ప్రజా పంపిణీ వ్యవస్థలో రాజముద్రతో కూడిన స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం .
-1042005 రేషన్ షాప్ పరిధిలోని 626 మందికి ఏ.టీ.ఎం తరహాలోని స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

పాకాల ఆగస్టు 25/ఎల్లో సింగం

అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పంచాయతీ గుట్టకిందఇండ్లులో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ.టీ.ఎం తరహాలోని నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు . పాకాల మండలంలోని 41 రేషన్ షాపులకు 15693 స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం. ఈ స్మార్ట్ కార్డు ను స్కాన్ చేస్తేకార్డుదారుని ఎన్ని కేజీలు బియ్యం, కుటుంబ సభ్యులు వివరాలు చూపిస్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులను మంత్రి నాదెండ్ల మనోహర్ తీసుకువచ్చారన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో కార్డుదారులు రేషన్ తీసుకోవాలంటే ఎండియు వాహనం ఒక చోట పెడితే అక్కడికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి. గతంలో కార్డుదారులకు 1వ తేదీ నుండి 15 తేదీ వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి.కానీ 3,4 రోజులలో పూర్తిగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వైనం. కొంత మంది కార్డుదారులకు ఎండియు వాహనం అందుబాటులో లేక నిత్యవసర సరుకులు తీసుకోలేని పరిస్థితి. కొన్ని చోట్ల కార్డుదారుల చేత వెలి ముద్ర తీసుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్టు చూపించిన ఎండియు వాహనదారులు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఎండియు వాహనాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యంను అక్రమ రవాణా చేసి మిల్లర్లకు దోచిపెట్టిన వైనాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,పౌరసరపాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులుతో పాటు పాత




పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,పౌరసరపాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా పంపిణీ వ్యవస్థలో మార్పులుతో పాటు పాత పద్ధతిని అమలు చేయాలని రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎండియు వాహనాలను తొలగించిన రోజు నుండి ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు 15 రోజులు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని గతంలో రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీలో ప్రభుత్వ పెద్దలు ఫోటోలు ముద్రించి కార్డులు ఇచ్చేవారు. వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానంలో రాజ ముద్రతో కూడిన నూతన %ఱ=% కోడ్ ద్వారా రేషన్ కార్డులను తిరుపతి జిల్లా వ్యాప్తంగా సుమారు 5 లక్షల 80 వేల 120 రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం పంపిణీ చేయడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రేషన్ డీలర్ల్లు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బడిదేవరమ్మ కొండ మైనింగ్ పై తనిఖీలు నిర్వహించాలి

- కలుషితమవుతున్న చెరువును రక్షించాలి
- పాడవుతున్న జీడి తోటలను పరిరక్షించాలి
- నిబంధనలను మీరి జరుగుతున్న మైనింగ్న ఆపాలి
- బడిదేవరమ్మ కొండపైకి భక్తులను అనుమతించాలి
- మైనింగ్ వలన చనిపోయిన గెడ్డను బతికించాలి
- పార్వతీపురం నుండి వయా ములగమీదుగా వైఎస్ వలస కు బస్సు నడపాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పార్వతీపురం:గోదావరి ప్రతినిధి

పార్వతీపురం మండలంలో జరుగుతున్న బడిదేవరమ్మ కొండ మైనింగ్ నిర్వహించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుల కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఎస్సీ సెల్ చైర్మన్ కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వి. శ్రీహరి తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికతో పార్వతీపురం మండలంలోని బడిదేవరమ్మ కొండపై పార్వతీపురం మండలంలోని బడిదేవరమ్మ కొండపై జరుగుతున్న మైనింగ్ పై తనిఖీలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 100 మంది గిరిజనులకు పోడు పట్టాలిచ్చిన ప్రాంతంలో మైనింగ్ కు అనుమతి ఇవ్వడమే పెద్ద పొరపాటు అన్నారు. అటువంటిది మైనింగ్ బూడిద వలన గిరిజనులు సాగు చేస్తున్న జీడి తోటలు పాడవుతున్నాయని గిరిజనులు ఆవేదన చెందుతున్నారన్నారు. అలాగే మైనింగ్ బూడిద వలన చెరువు కూడా కలుషితం అవుతుందన్నారు. మైనింగ్ వలన చుట్టుపక్క నివాసిత గ్రామాల



ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. కొండ నుండి వచ్చిన ఓటు వలన ఏర్పడిన గెడ్డ మైనింగ్ వలన చచ్చిపోయిందని గిరిజనులు వాపోతున్నారన్నారు. దాదాపు పది పంచాయతీలకు ఆరాధ్య దైవమైన బడిదేవరమ్మ కొండపైకి ప్రజలను మైనింగ్ యాజమాన్యం అనుమతించడం లేదని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రతి ఏటా వర్షాల కోసం బడిదేవరమ్మ కొండపైన పది పంచాయతీల ప్రజలు వరద పాశం పోసి వరుణ దేవుని చల్ల పరుస్తారన్నారు. ప్రస్తుతం ఆ కొండపైకి భక్తులు వెళ్లే పరిస్థితి లేదన్నారు. తరతరాలుగా బడిదేవరమ్మ కొండను పూజిస్తున్న గిరిజనుల మనోభావాలు మైనింగ్ వలన దెబ్బతిన్నాయన్నారు. మైనింగ్ వలన పర్యావరణానికి హాని కలుగుతుంది అన్నారు. ఇటీవల పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కూడా మైనింగ్ ను పరిశీలించి పలు అనర్థాలకు నెలవైన మైనింగ్ ను ఆపాలని కోరిన సందర్భాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు కంటే పరిధి దాటి ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే పార్వతీపురం నుండి ములగ మీదుగా ఎర్ర సామంతవలసుకు ఆర్టీసీ బస్సు నడపాలని కోరారు.

# బి సి జనార్ధన్ రెడ్డి ఎం ఎల్ సి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

## మర్యాదపూర్వకంగా సత్కరించిన ఎమ్మెల్యే



చంద్రగిరి ఆగస్టు 25/ఎల్లో సింగం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు పార్లమెంట్ కమిటీ ప్రతిపాదనల కోసం పరిశీలకులుగా చిత్తూరు విచ్చేసిన మంత్రి బీ.సీ. జనార్దన్ రెడ్డి %మీౌజ% ఆలపాటి రాజేంద్రప్రసాద్ %ూ×ఱజూూ% చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు చిత్తూరు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మోహన్ , మాజీ %మీౌజ% దొరబాబు సురేంద్ర బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు నిలువరించడమే లక్ష్యంగా నూతన వ్యవస్థ

## రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ -ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

- ఎస్.కోటలో స్మార్ట్ రైస్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఈ కార్డులు క్యూఆర్ కోడ్ డిజిటల్ ట్రాకింగ్ సౌలభ్యంతో ఉంటాయి.
- ఎస్.కోట నియోజకవర్గ వ్యాప్తంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ.
- కార్డుదారుల ఇంటింటికెళ్లి స్మార్ట్ రైస్ కార్డులు అందజేయనున్న సిబ్బంది.
- 15 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ.
- కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70 లక్షల కార్డుదారులకు స్మార్ట్ రైస్ కార్డుల జారీ...
- క్యూఆర్ కోడ్ సహా పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ రైస్ కార్డుల తయారీ.స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిస్ గుర్తింపుతోసరుకుల పంపిణీ.. సరుకుల పంపిణీ సమాచారం ఎప్పటికప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేసేలా ఏర్పాటు.

శృంగవరపుకోట, 25ఎల్లోసింగం ప్రతినిధి

శృంగవరపుకోట:- రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు నిలువరించడమే లక్ష్యంగా నూతన వ్యవస్థ... రాష్ట్రంలో ఎక్కడి నుంచ్కెనా రేషన్ తీసుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించనుందని లిఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలిపారు... ఈరోజు అనగా సోమవారం ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల గౌరి శంకర్ కాలనీలో రేషన్ డిపో నందు నూతన రైస్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిస్ గుర్తింపుతో సరుకుల పంపిణీ... సరుకుల పంపిణీ సమాచారం ఎప్పటికప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేసేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ డిజిటల్ కార్డు అనేది ఎన్టీఆర్ వైద్య సేవా మరియు మహిళలకు స్త్రీ శక్తి పథకానికి ఉపయోగపడతాయని తెలిపారు... వీటిని రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు...కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు...ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను తుచాతప్పకుండా అమలు పరుస్తున్నామన్నారు.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ మరియు చేనేతలకు అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరావ్, ఐటీడీపీ చక్కా కిరణ్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

- పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.-
- గ్రీన్ వేస్ట్ లో కొన్ని ఫిర్యాదులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం ( ఆగస్టు 25)

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన గుమ్మడి సాగర్ ఇంటర్ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తనకు ఏదైనా ఒక కార్యాలయంలో అటెండర్ జాబు గాని వాచ్ మెన్ జాబు గాని ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

చంద్రుగొండమండలం రావికంపాడు గ్రామానికి చెందిన తలారి ముత్తయ్య ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంటు కొరకు గృహ జ్యోతి పథకంకి దరఖాస్తు చేసుకోని ఉన్నానని కానీ నా ఇంటికి కరెంట్ బిల్లు వస్తున్నాదని తనకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చంద్రుగొండ ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు..

ఇల్లందు మండలం ఇందిరానగర్ కు చెందిన మహమ్మద్ సాదిక్ %ఓ/శీ% గౌస్ నా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయాడని తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తాను తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి రేషన్ కార్డు బెనిఫిట్స్ సరిపోవడం లేదని తన తెల్ల రేషన్ కార్డును అన్నపూర్ణ కార్డుగా మార్చగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు.

జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గతంలో నిర్మించినటువంటి పశువుల భవనం శిథిలావస్థలో ఉన్నదని చుట్టుపక్కల గోడలు కూడా పగిలిపోయి ఉన్నాయని పశువుల వైద్యం కొరకు ఇబ్బందిగా ఉన్నదని వారి గ్రామానికి కొత్త పశువుల భవనము మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పశుసంవర్ధక అధికారికి ఎండార్స్ చేశారు..

చుంచుపల్లి తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్ తమ పిల్లలు లక్ష్మీదేవి పల్లి మండలం త్రివేణి పాఠశాల నందు ఏడు, ఆరో తరగతి చదివి ప్రస్తుతం వేరే పాఠశాలలో చదువుతున్నారని తమ పిల్లలకు టీసీ ఇవ్వాలని పాఠశాలలో దరఖాస్తు చేసుకోగా నేటి వరకు టిసి ఇవ్వడం లేదని కావున మా పిల్లలకు టిసి ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి కి ఎండార్స్ చేశారు..

బూర్గంపాడు మండలం చింతకుంట గ్రామంలో 37 కుటుంబాలతో జీవనం సాగిస్తున్నామని ప్రధాన రహదారి నుంచి మా గ్రామానికి వెళ్లడానికి రోడ్డు వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నామని అంతేకాకుండా వారి గ్రామంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండదని చిన్నపిల్లలు చదువుకోడానికి అంగన్వాడి మరియు పాఠశాల లేవని కరెంటు కూడా లేక ఇబ్బందులకు గురవుతున్నామని కావున వారి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం డి సెక్షన్ కి ఎండార్స్ చేశారు..

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు...



# అంటి కొండ గిరిజన గ్రామం రోడ్డుని మరమ్మతులు చేపట్టండి

సీతంపేట ఆగస్ట్ 25(ఎల్లో సింగం)

అసలే అధ్వాన రోడ్లు.. ఆపై వర్షాకాలం. ఇంకేముంది చిన్న చిన్న వానలకే రోడ్లు పూర్తిగా ఛిద్రమయ్యాయి.సీతంపేట మండలం పెద్ద గూడు పంచాయతీ అంటి కొండ అచ్చభ గ్రామాల ఈ మట్టిరోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బురదమయంగా మారాయి. దీంతో వాహనదారులు ఆ రోడ్లపై ప్రయాణించాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. ఇక పాదచారుల పరిస్థితి మరీ అధ్వానం. కాగా, ఆయా గ్రామానికి అంబులెన్స్‌లు, ఆర్టీసీ బస్సులు రాని దుస్థితి నెలకొంది. ఈ రోడ్లపై ప్రయాస లేకుండా ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది. అక్కడక్కడున్న బీటీ రోడ్లకు మరమ్మతులు లేకపోవడంతో అవి కూడాపూర్తిగా ధ్వంసమైపోయాయి. చిన్నవర్షానికే బురదగుంతలు కంకరతేలి అధ్వానంగా తయారై అంబులెన్స్, ఆర్టీసీ బస్సు వెళ్లలేని దుస్థితిమరమ్మతులు లేకఆందోళన కరంనరకప్రాయంగా మారిన ప్రయాణంపట్టించుకోని ప్రజాప్రతినిధులుఅధికారులు ఉన్న మట్టి రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడిబురదమయంగా మారాయి. దీంతో ఆ రోడ్లపై ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్లపై వాహనాలు దెబ్బతినడం, గుంతల్లో ఇరుక్కుపోవడం, అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సైతం రాలేని దుస్థితి నెలకొందిని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మాగ్రామల రోడ్డుని మరమ్మత్తులు పనులు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.



# నందమూరి నటసింహం బాలకృష్ణకి శుభాకాంక్షలు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో నందమూరి బాలకృష్ణ గారి పేరు నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 50 సంవత్సరాలు హీరోగా గుర్తింపు పొందిన బాలకృష్ణ గారి అపూర్వమైన సినిమా జైత్రయాత్రకి అత్యంత గౌరవప్రదమైన ఘనతగా నిలుస్తుందన్నారు. తన కెరీర్ అంతటా, బాలకృష్ణ తన తండ్రి, లెజెండరీ నందమూరి తారక రామారావు (%చీ=%) గారి శాశ్వత వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా, టాలీవుడ్‌లో తన ఆల్ రౌండర్ ప్రతిభతో, శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్ మరియు తన కళపట్ల అవిరామమైన నిబద్ధతతో తనదైన గుర్తింపును సాధించుకున్నారని తెలిపారు. ఆయన ప్రయాణం ఉత్సాహం, క్రమశిక్షణ మరియు శాశ్వత కళాత్మకతకు సాక్ష్యం, ఇది అన్నితరాల సినిమా ప్రేమికులను వారికి అభిమాన పాత్రులను చేసిందన్నారు.గత 15 సంవత్సరాలుగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %డ% రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్‌గా, ఆయన పబ్లిక్ సర్వీస్‌ను ఒక ఉదాత్త మిషన్‌గా నిరూపించారని అన్నారు. జీవితాలను మార్చడం, ఆశను అందించడం మరియు అత్యంత అవసరమైన వారికి కరుణామయ ఆరోగ్య సేవలు చేరువ చేయడం.. కళాత్మక ప్రతిభ మరియు మానవతావాద లీడర్‌షిప్ యొక్క ఈ అరుదైన కలయిక, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గర్వంగా నిలబడే స్థిరత్వం, అంకితభావం మరియు సామాజిక ఉద్ధరణ యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

# ఏలూరులో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం





ఏలూరు ఎల్లో సింగం న్యూస్ .

ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గం క్రాంతి కళ్యాణ మండపం లో జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న అఫ్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు గారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాల కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఆర్యవైశ్య వేల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు,నాయి బ్రహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ లంకా రత్నాకరరావు,రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికారిక అధ్యక్షులు భలే ఏసురాజు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చాబత్తిన విజయ్, క్రిష్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రేమల్లి జార్జ్ ముల్లర్,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,కైకలూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,సైదు సత్యనారాయణ,మైనారిటీ నాయకులు యమ్.డి.ఉస్మాన్, జయమంగళ సుబ్బరాజు, జిల్లా తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి చక్కా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీబి. ఓడిపోతుంది దేశం గెలుస్తుంది

## డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ, ఎస్. టి. ఎస్ నాగిరెడ్డి




నిమ్మనపల్లి ఎల్లో సింగం న్యూస్ .

టీబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి లు మండలం లోని ఎగువ పల్లి లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు టి. బి ముక్త్ భారత్ కాంపెయిన్ లో భాగంగా క్షయ వ్యాధి పై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. టి. బి. వ్యాధి గ్రస్థులు ప్రపంచంలో ఉన్న దేశాలాన్నిటిలో కన్నా భారతదేశం లోనే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఈ వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి గాలి ద్వారా తుంపరల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఒక సూక్ష్మ క్రిమి ద్వారా వస్తుంది. రెండు వారాలకు పై బడి దగ్గు ఉండుట, ఛాతిలో నొప్పి, గస, ఆయాసం, గళ్ళ పడుతది, రక్తం గళ్ళ లో పడుతది, రాత్రి పూట జ్వరం వచ్చుట వంటి లక్షణాలు ఉంటే టి. బి వ్యాధి అని అనుమాన పడి ప్రభుత్వ ఆస్పత్రి లో గళ్ళ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ ఐతే ఆరు నెలలు మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. మరియు ప్రధానమంత్రి పోషన్ యోజన పథకం కింద మంచి పౌష్టికహారం తినడానికి నెలకు రు 1000/-వారి ఖాతా లో జమ చేస్తారణి తెలిపారు. సై. టీబి పరీక్షలు క్షయ రోగి భందువులు ఏ. ఎన్. ఎమ్ దగ్గర చేయించుకుని ఒకవేళ పాజిటివ్ వస్తే టి. బి రాకుండా భవిష్యత్ లో మూడు నెలలు మాత్రలు తినాలని అన్నారు.టి. బి. రోగులకు పౌష్టికాహారం ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలని కో రారు.అనంతరం ప్లేకార్డ్స్ ప్రదర్శన చేయడం మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఎస్. టి. ఎస్ నాగిరెడ్డి సి. హెచ్. ఓ. కరుణ, ఏ. ఎన్. ఎమ్ సాలమ్మ,,ఆశా కార్యకర్త మంజుల, యల్లమ్మ, శ్రావణి, మరియు 104 సిబ్బంది గిరి, శంకర ప్రజలు పాల్గొన్నారు.

# విశాఖపట్నం అందాల పోటీలో సిక్కోలు చిన్నారికి ప్రధమ స్థానం



మినీ గ్లామర్ రన్వే మినీ డాన్స్ ట్రోపియా వారి ఆధ్వర్యంలో మూడు నుంచి ఏడు సంవత్సరాల వయసు వారికీ అందాల పోటీలో జలుమూరు మండలం పార్లం గ్రామానికి చెందిన సింగూరు నాగభూషణ్- యమున దంపతులు కుమార్తెకు సింగూరు సహస్ర అందాల పోటీలలో ప్రధమ స్థానం రావడం హర్షనీయం అని మామయ్యలు గురుగుబెల్లి రాజశేఖర్ బ్రదర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెన్నో విజయాలు సాదించాలి అని దేవుణ్ణి కోరుకుంటున్నాము

# విజయనగరం 39 వ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ



విజయనగరం : ఆగస్టు:25: ఎల్లో సింగం న్యూస్ ..

39 వ డివిజన్ లో విజయనగరం శాసన సభ్యులు శ్రీపూసపాటి అధితి విజయలక్ష్మి గజపతి రాజు ఆదేశాలు మేరకు, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డు లు పంపిణి కార్యక్రమం జరిగింది సచివాలయంసిబ్బంది తో కలసి 39 డివిజన్ ఇంచార్జ్ శ్రీమతి కొర్నాన రాజ్యలక్ష్మి గారు చిట్టిబాబు డివిజన్ ప్రెసిడెంట్ పాలూరి రాజు నాయుడు ప్రధాన కార్యదర్శి కొర్నాన రమణ , లక్ష్మీపతి రాజు మరియుతెలుగుదేశం పార్టీకుటుంబసభ్యులు తో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది

# పర్యావరణ పరిరక్షణ కు పాటు పడదాం మట్టి గణపయ్య విగ్రహాలను ప్రతిస్టిద్దాం



హైదరాబాద్: ఆగస్టు: 25: ఎల్లో సింగం న్యూస్

పర్యావరణ పరిరక్షణ కొసం ఈ వినయక చవితి నాడు మట్టి గణపయ్య విగ్రహాలను ప్రతిష్టించాలనీ పర్యావరణ కాలుష్య నివారణకు మనమందరం పాటు పడదాం అని ప్రాముఖ యూట్యూబర్ (బ్యాకాంగ్ పిల్ల) సమతపూడి శ్రావణి వర్మ తెలిపారు. హైదరాబాద్ లో ఒక కార్యక్రమానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ లో ప్రజాలందరూ భాగస్వామ్యం అవ్వలన్నారూ వాతావరణం కాలుష్యం కారణంగా వాతావరణంలో మార్పులు సంభవిస్తూ వస్తున్నాయన్నారూ ప్లాస్టిక్ వలన నీటి కాలుష్యం ఎక్కువ గా జరిగే ప్రమాదం ఉందని మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలస్సినా భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు రాబోవు వినాయక చవితి పండుగ కుల మాతలకతీతంగా ఐకమత్యంగా జరుపుకోవాలని అని అన్నారు ఇప్పటికే కాలుష్యం అనేక రూపాలలో కలుషితం అవుతుందని ప్లాస్టిక్ గణపతి విగ్రహాలు నీటిలో కరగడం చాలరోజులు పడుతుందని కాలుష్యం ద్వారా నీటిలోనీ జీవరాసులు చేపలు వంటివి వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని వైద్యులు నిపుణులు అనేక సందర్భలలో తెలియజేశారు అని ఆమె తెలిపారు...

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in

# అక్రమాలకు చెక్ పెట్టేలా స్మార్ట్ రేషన్ కార్డులు

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

- నిడదవోలులో స్వయంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించిన మంత్రి దుర్గేష్
- కార్డుల పంపిణీలో తూర్పుగోదావరి జిల్లాలో నిడదవోలును నంబర్ 1 స్థానంలో నిలబెట్టిన అధికార యంత్రాంగాన్ని ప్రశంసించిన మంత్రి దుర్గేష్
- అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏటీఎం కార్డు తరహాలో రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన
- కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే  కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్  సరకుల వివరాలు, కేటాయించిన పరిమాణం,  రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్న మంత్రి దుర్గేష్
- రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్? తీసుకునే సదుపాయం కల్పించామన్న మంత్రి దుర్గేష్
- టెక్నాలజీని ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న మొట్టమొదటి సీఎం చంద్రబాబునాయుడని పేర్కొన్న మంత్రి దుర్గేష్



నిడదవోలు: ఎల్లో సింగం ప్రతినిధి...

నిడదవోలు:  రేషన్, సరకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ, రేషన్ వ్యవస్థను ప్రక్షాళనచేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని  స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.  ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గతంలో మాదిరి పెద్ద పుస్తకాల్లా కాకుండా ఏటీఎం కార్డు, ఆధార్ కార్డుల తరహాలో జేబులో ఇమిడిపోయే విధంగా రాజముద్రతో పాటు లబ్ధిదారు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచామన్నారు. కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరకుల వివరాలు, కేటాయించిన పరిమాణం, రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయన్నారు. అంతేగాక రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషన్? తీసుకునే సదుపాయం కల్పించామని మంత్రి దుర్గేష్ వివరించారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ పోస్ యంత్రాలనూ కూటమి ప్రభుత్వం ఆధునికీకరించిందని మంత్రి దుర్గేష్ వివరించారు.

**కార్డుల పంపిణీలో నిడదవోలు నంబర్ 1 స్థానంలో ఉండటం ఆనందంగా ఉంది: మంత్రి కందుల దుర్గేష్**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి దుర్గేష్ న్నారు. నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు రూరల్ మండలాల్లో మొత్తం రేషన్ కార్డులు 81,749 ఉంటే ఇందులో 713 మినహాయించి మిగతా 81,026 రేషన్ కార్డులు స్మార్ట్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్డుల పంపిణీలో తూర్పుగోదావరిలోనే నిడదవోలును నంబర్ 1 స్థానంలో నిలబెట్టినందుకు అధికార యంత్రాంగాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. గత ప్రభుత్వం  రేషన్ కార్డులపై ప్రత్యేక శ్రద్ధ వహించలేదన్నారు. ప్రజలకు అందించే బియ్యం, పంచదార, ఇతరత్రా రేషన్ సరకుల పంపిణీ విషయంలో సరైన రీతిలో పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జాతీయ ఆహార భద్రతా చట్టం అనుసరించి పేద ప్రజానీకానికి సక్రమంగా రేషన్ సరకుల పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజల కోరిక మేరిక ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి మళ్లీ రేషన్ డీలర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అంతేగాక గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు రేషన్ పంపిణీ ఇంటివద్దనే జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. 1-15వ తేదీ వరకు రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. తద్వారా ప్రజలు తమకు కుదిరిన సమయంలో రేషన్ తీసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.

**సూపర్ సిక్స్ సూపర్ హిట్ : మంత్రి కందుల దుర్గేష్**

గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లినా కూడా ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఒక్కో హామీని నెరవేరుస్తుందని వివరించారు. తొలుత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 2024లో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను రూ.4000 కు పెంచి అందించామన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కలిపి జులై 2024లో వృద్ధులకు రూ. 7000 పెన్షన్ ఇచ్చామని గుర్తుచేశారు.  దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికిచ్చే పెన్షన్ ను రూ.3,000 నుండి రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పెన్షన్ రూ.6,000 ను రూ.15,000కు పెంచి ఒకటో తేదీనే ఇంటివద్ద అందిస్తున్నామన్నారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. దీపం-2 పథకం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో ఉచితగ్యాస్ సిలిండర్లు అందించామన్నారు.  తద్వారా గృహిణుల ముఖాల్లో ఆనందం చూశామన్నారు.  5 కేటగిరి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని 2019లో  చెప్పిన వైసీపీ కుటుంబంలో ఒక్కరికే పరిమితం చేసిందన్నారు.  ప్రజలను దారుణంగా మోసం చేసిన పార్టీ వైసీపీ అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం క్రింద కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి లబ్ధి చేకూర్చామని తెలిపారు.

**ప్రజాసేవకే టెక్నాలజీ వినియోగిస్తున్న తొలి సీఎం చంద్రబాబునాయుడు : మంత్రి కందుల దుర్గేష్**


దేశంలో టెక్నాలజీని ఒడిసి పట్టుకొని ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మెచ్చుకున్నారని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, వాట్సాప్ గవర్నెన్స్  తదితర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వి. పార్వతి, నియోజవర్గ అబ్జర్వర్, సివిల్ సప్లై డిస్టిక్ ఆఫీసర్, నిడదవోలు జెడ్పీటీసీ, నిడదవోలు పట్టణ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్, ఎమ్మార్వో, కూటమి పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ, మండలాల కూటమి నాయకులు, స్మార్ట్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులతో అవినీతికీ అడ్డుకట్ట..

## బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ కార్డుల విధానంతో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని, దీంతో పేదలు పట్టెడన్నం తింటారని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. సోమవారం బొబ్బిలి పట్టణం లో ఉన్న కళాభారతి ఆడిటోరియంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులు పంపిణీని ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 45 లక్షల స్మార్ట్ కార్డులు ప్రభుత్వం అందజేస్తుందని తద్వారా సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ప్రతి పేదవారికి బియ్యం అందడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఈ స్మార్ట్ కార్డులు విధానంతో అవినీతికి ఆస్కారం ఉండదని, దీంతో ప్రభుత్వానికి ఖర్చు అవుతున్నా దాన్ని భరించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో రేషన్ పంపిణీ విధానంలో ఎంతో అవినీతి జరిగినట్లు దీనిపైన సుదీర్ఘంగా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి ఈ స్మార్ట్ కార్డు విధానం రేషన్ పంపిణీ అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు.. బొబ్బిలి పట్టణ, మండలానికి 35,285, రామభద్రపురం మండలానికి 15,020, బాడంగి మండలానికి 14, 420.. తెర్లాం మండలానికి 18, 233 స్మార్ట్ కార్డులు



పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న 195 రేషన్ డిపోలకు 82,,958 స్మార్ట్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహసీల్దారులు, సీఎస్ డీటీలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్ లు, టీడీపీ సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి నాయుడు,అల్లాడ భాస్కరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు..

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ ...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి నియోజకవర్గంలో తెర్లాం మండలం , బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ ప్రజలు కొందరు ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బేబినాయన బొబ్బిలి కోటలో సోమవారం సీఎం సహాయనిధి నుంచి విడుదల అయిన మొత్తం 4,35వేల353 రూపాయలు చెక్కులను  లబ్దిదారులకు అందజేశారు.